GOVT. OF ANDHRA PRADESH
NEWS PAPER RECORDS
FILE COPY

Regd. No. H. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయా పైసలు

సరిక్రొత్త ఆకర్షణీయమైన సరుకు ఇప్పుడే వచ్చినది
బేథింగ్ కాస్ట్యూమ్స్-ట్రంక్స్
BATHING COSTUMES & TRUNKS
స్త్రీలకు - పురుషులకు - పిల్లలకు
బుల్‌చంద్ అండ్ కో
"సిల్క్ ప్యాలెస్," ఆబిడ్ రోడ్, ఫోన్: 4283
(Khan & Sons)

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

చిరకాలము అందము చెడకుండే
ఉండే రమ్యమైన దుస్తులు
వీనస్ డ్రెసెస్
బిల్స్ రెడీ మేడ్ దుస్తులు
తయారు చేయువారు
Prop. T. పలపతిరావు & బ్రదర్స్
విజయవాడ. సికింద్రాబాద్.
గమనిక:- ఆర్డర్లపై టైలరింగ్ చేయబడును.

సంపుటి 4 హైదరాబాద్, ఆదివారం 29-3-1949 సంచిక 259

కళా'విహీనమైన ఆంధ్రప్రదేశ్

ప్రసిద్ధ దేశభక్తుడు, పరిపాలనాదక్షుడు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ వెంకట్రావుగారి అస్తమయం

మృతకళేబరం వద్ద శోక పరతప్తులై నిలబడ్డ ముఖ్య మంత్రి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి, తదితరులు.

"మహోజ్వల కాంతి పుంజం మాయమైనది"

శ్రీ కళా వెంకటరావుగారి అకాల, ఆకస్మిక మరణం ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటుగా పరిణమించిందని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ వెల్లడించారు.

హైదరాబాద్‌లోని ఆల్ ఇండియా రేడియో ద్వారా ప్రసంగిస్తూ, శ్రీ సంజీవరెడ్డిగారు శ్రీ వెంకటరావుగారి జీవితం విశేషాలను ప్రశంసించారు. [illegible] గారు పంతులుగారి [illegible] ఎన్నతగిన మంత్రి ఆయనే అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి [illegible] అన్నారు:

శ్రీ కళావారి నిర్యాణంతో [illegible] మైన కాంతి మాయమై [illegible] తీసివేసు కాలివ్యక్తిగతం [illegible] ఆంధ్ర ప్రదేశ్‌కు జాతీయోద్యమంలో [illegible] మైన పేరు తేగలిగారు. ఆ [illegible] గడిపారు. తమ [illegible] నిశ్చయం [illegible] ఉన్న [illegible] మైన [illegible] శ్రమలను [illegible] వైతాళికుల [illegible] శ్రీ కళావారు ఒకరు. జాతీయోద్యమంతో వారు తాదాత్మ్యాన్ని [illegible] వ్యవహరించారు"

1942 ఉద్యమంలో శ్రీ వెంకటరావుగారు నిర్వహించిన ప్రముఖ పాత్రను గురించి ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారిలా అన్నారు:

"పరిశాంతమైన ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ సమగ్ర శక్తంగా వ్యవహరించడానికి శ్రీ కళా వెంకటరావుగారే హేతువైనారు. అప్పుడు ఆ బాధ్యత తను వహించింది ఆయనే. ఆ సందర్భంలో ఆయనను గురించి బ్రిటిష్ పార్లమెంట్‌లోకూడా ప్రస్తావించటం జరిగింది. వెనకడుగు వేయకుండా పనిచేసి ఎరుగని వీరాగ్రేసరుడు శ్రీ కళా వెంకటరావుగారు. దేశసేవా రంగంలో గత 40 ఏళ్లుగా ఆ మహావీరుడు అలాగే వ్యవహరించారు"

అనంతరం, రెవెన్యూమంత్రిగా శ్రీ వెంకటరావుగారు చేసిన సేవనుగురించి ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి ఇలా అన్నారు:

"మద్రాసు మంత్రిగా ఉన్నప్పుడు శ్రీ వెంకటరావుగారు జమీందారీ రద్దు బిల్లును ప్రవేశపెట్టారు ఆ సందర్భంలో ఆయన ప్రతిపక్షులు కూడా ఆయనను అమితంగా ప్రశంసించటం జరిగింది. కారన్ వాలిస్ జమీందారీలను ప్రవేశపెడితే కళావారు వాటిని పూడ్చి పెట్టారని, కారన్ వాలిస్

(మిగత 4వ పేజీలో)

రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లినదని ముఖ్యమంత్రి తదితర నాయకుల తీవ్ర సంతాపం

హైదరాబాద్, మార్చి 28

హఠాత్తుగా హృదయ స్పందనం ఆగి రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేటి ఉదయం ఇక్కడ ప్రాతఃఘడియలకుముందు 2 గంటల ప్రాంతంలో స్వర్గస్తులైనారు.

ఆయన మరణానికి సంతాపసూచకంగా ఉభయ శాసనసభలు వాయిదా వేయబడ్డాయి. శ్రీ వెంకట్రావుగారి అకాల హఠాన్మరణం నవ్యాంధ్ర రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లజేసినదని రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, తదితర నాయకులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

శ్రీ వెంకట్రావుగారి మరణం [illegible] ఆకస్మాత్తుగా సంభవించింది. గత రాత్రి 10 [illegible] వారు ప్రభుత్వ [illegible] గురించి మిత్రులతో చర్చిస్తూ [illegible] జిల్లావారుగట్ట రెండు గంటలకు శ్రీ వెంకటరావుగారు [illegible] నుంచి లేచి, గుండెలో [illegible] ఉన్నదని భార్యతో అన్నారు. ఆమె వెంటనే నౌకర్లనందరినీ లేపి, వైద్యుని కోసం కబురు చేశారు. వైద్యుడు వచ్చేటప్పటికే శ్రీ వెంకటరావుగారు దివంగతులైనారు.

శ్రీ వెంకటరావుగారికి దీర్ఘకాలికమైన అతి మూత్ర వ్యాధి ఉన్నది. గత రెండు రోజులుగా వారు "ఇన్‌ఫ్లూయెంజా"తో బాధ పడుతున్నారు. అందుకనే, గురు, శుక్ర వారాలలో జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వారు హాజరుకాలేదు. కాగపోతే, సోమవారం నాటికి వారి ఆరోగ్యం కుదుటపడగలదని, ఆ నాటి సమావేశంలో పాల్గొనటం తథ్యమని మాత్రం వారు విశ్వసించారు. అదే విషయాన్ని నిన్న సాయంత్రం వారు తమ స్నేహితులకు తెలియ పరిచారు కూడా.

నిన్న ఉదయాన శ్రీ వెంకటరావుగారి జ్వరం 101 డిగ్రీలుగా ఉన్నదికాని, సాయంకాలానికి అది "నార్మల్"కు వచ్చింది, వారు ఆకస్మిక మరణం పాలైనారు.

శ్రీ వెంకటరావుగారి స్వగ్రామం ప్రకారం, తూర్పు గోదావరి జిల్లా అమలాపురం సబ్‌డివిజన్‌లో ఉన్న వారి స్వగ్రామమైన ముక్కామలలో వారి భౌతిక దేహానికి అంత్యక్రియలు జరుపబడతాయి.

శ్రీ వెంకటరావుగారి ఆకస్మిక మరణం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లజేసినదని రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, తదితర నాయకులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

శ్రీ వెంకటరావుగారి భౌతిక దేహానికి, నివాళులు అర్పించిన ప్రముఖుల జాబితా [illegible] లోను, వారి స్వగ్రామమైన ముక్కామలలో నేటి రాత్రి అంత్యక్రియలు జరుగుతాయి

జీవిత సంగ్రహం

శ్రీ కళా వెంకటరావుగారు 1900 [illegible] 7వ తేదీన జన్మించారు. మచిలీపట్నం కళాశాలలో [illegible] కుంటూ ఉన్న రోజులలోనే [illegible] వారు గాంధీ మహాత్ముని ఆదేశాన్ని పాటించి, చదువుకు స్వస్తి చెప్పి, 1921లో స్వాతంత్ర్య పోరాటంలో చేరారు, వారు 8 సార్లు జైళ్ళకు వెళ్ళి [illegible] అనుభవించారు. వారు మొత్తం మీద 8 1/2 సంవత్సరాలు జైలులో జీవితం అనుభవించారు.

శ్రీ వెంకటరావుగారు ప్రభుత్వానికి [illegible] చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు 1949 వ సంవత్సరంలో వారు భారత జాతీయ కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నుకోబడినారు. 1949 నుంచి 1951 వరకు వారు ఆ పదవిలోనే ఉన్నారు. 1939-40 సంవత్సరాలలో వారు, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పదవిని అలంకరించి నిర్వహించారు.

శ్రీ వెంకటరావుగారి పార్లమెంటరీ జీవితం కూడా అల్పమైనదికాదు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రెవెన్యూ మంత్రిగా ఉండి జమీందారీ రద్దు బిల్లును ప్రవేశపెట్టారు.

(మిగత 4వ పేజీలో)

ఆయనకు ఆయనే సాటి
ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, మార్చి 28

శ్రీ వెంకట్రావుగారి అకాల ఆకస్మిక నిర్యాణం ఆయన స్నేహితులను, సహచరులను విచారసాగరంలో ముంచినదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డిగారు నేడొక ప్రకటన చేశారు.

దేశ స్వాతంత్ర్యానికి, ప్రజాసేవకు శ్రీ వెంకట్రావుగారు తమ జీవితాన్ని సంపూర్ణంగా అంకితంచేశారని, వీరస్వర్గాన్ని పొందారని, ఆయన నిర్యాణంవల్ల సంభవించిన లోటు తీర్చటం కష్టసాధ్యమని అన్నారు.

శ్రీ వెంకట్రావు గారు కాంగ్రెస్ వాదులలో ప్రముఖులని, అకుంఠిత కార్యదీక్షవల్ల, ఆత్మత్యాగం వల్ల, స్వాతంత్ర్య పోరాటంలో ప్రదర్శించిన కార్యదక్షతవల్ల ఆయన కాంగ్రెస్ కార్యదర్శి పదవిని పొందగలిగారని, ఇటీవల ఆంధ్ర ప్రజానీకపు అదృష్టాన్ని పెంచిన బహుకొద్ది మంది మహాపురుషులలోమ ఆయన ఒకరని శ్రీ రంగారెడ్డిగారు అన్నారు.

"ప్రదేశ్ కాంగ్రెస్‌కు శ్రీ వెంకట్రావుగారు వెన్నెముకవంటివారు. పూజనీయుల్లులుగా, వ్యవహర్తగా, మంత్రిగా ఆయనకు ఆయనే సాటి" అని కూడా శ్రీ రంగారెడ్డిగారు అన్నారు

కాంగ్రెస్ కార్యాలయాల మూసివేత
శ్రీ వెంకట్రావుగారి నిర్యాణానికి సంతాప సూచకంగా

హైదరాబాద్, మార్చి 28

శ్రీ కళా వెంకటరావుగారి ఆకస్మిక నిర్యాణం పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నేడు మూసివేయబడినది. గాంధీ భవనం మీద కాంగ్రెస్ పతాకం సగం వరకు దించివేయబడినది.

రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీలన్నిటి కాంగ్రెస్ జండాలు నేడు సగం వరకు దించి వేయబడాలని, నేడు కార్యాలయాలు మూసి ఉంచాలని కూడా ఆదేశింపబడినాయి.

లోక్‌సభలో ఒక నిమిషం నిశ్శబ్దం

న్యూఢిల్లీ, మార్చి 28

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారిని సంస్మరించి ఆయన మరణానికి సంతాపసూచకంగా లోక్‌సభ ఈ రోజున ఒక నిమిషంపాటు మౌనం వహించినది.

స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఆంధ్రప్రదేశ్ మంత్రులలో, పరిపాలకులలో శ్రీ కళా వెంకట్రావుగారు అత్యంత సమర్థులని ప్రశంసించారు.

"ఆయన మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తున్నాం. ఆయన కుటుంబానికి సానుభూతిని అందజేయటంలో సభ్యులు నాతో కలుస్తారని ఆశిస్తున్నాను."

స్పీకర్ అలా అన్న తర్వాత సభ్యులంతా లేచి నుంచుని ఒక నిమిషంపాటు నిశ్శబ్దంగా నిలబడ్డారు.

శ్రీ మోతే నారాయణరావు గారి మృతి

ఏలూరు, మార్చి 28

దేశ భక్తుడు, సర్వోదయ నాయకుడు శ్రీ మోతే నారాయణరావుగారు ఈ [illegible] తేదీన మృతిచెందారు.

ఉభయ శాసన సభలు వాయిదా

హైదరాబాద్, మార్చి 27

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారి అకాలమరణంపట్ల రాష్ట్ర ఉభయ శాసనసభలు తమ సంతాపాన్ని ప్రకటిస్తూ, ఒక నిమిషం నేపు మౌనప్రార్థనలు జరిపినాయి.

అనంతరం, ఉభయ సభలలోను జరుగవలసిన నేటి కార్యక్రమం ఆపివేయటం, రేపటికి వాయిదా వేయబడటం జరిగింది.

శాసనసభ నేటి ఉదయం 8-30 గంటలకు సమావేశమయినది. ఆ వెంటనే స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు లేచి, ఆంధ్రప్రదేశ్ అంతరిక్షంనుంచి ఒక మహోజ్వల చంద్రిక కాలిపోయిందని సభ్యులకు తెలియపరిచారు. ఆ సంఘటనకు సంబంధించిన సంతాప తీర్మానాన్ని సభా నాయకులు ప్రతిపాదిస్తారని అన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక తీరని లోటు సంభవించిన దన్నారు. 1921 సంవత్సరంలో, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేనిమిత్తం కళాశాల నుంచి బయటికి వచ్చిన దగ్గరి నుండి శ్రీ వెంకటరావుగారు జాతీయ పోరాటంలో అన్ని ఘట్టాలలోను పాల్గొన్నారని, తమ సర్వస్వాన్ని ఆ పోరాటానికి అర్పించారని ఆయన అన్నారు. మద్రాసు రాష్ట్రంలో జమీందారీ రద్దుచట్టాన్ని అమలు జరిపించింది శ్రీ కళా వెంకటరావుగారేనని, అంతవరకు అటువంటి చర్యదేశం మొత్తం మీద లేనేలేదని, అదివారి వ్యక్తిగత విజయానికి తార్కాణమని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

"రాజకీయ రంగం నుంచి తమ 60వ ఏట తొలగిపోవాలని శ్రీ వెంకటరావుగారు అభిలషించేవారు. [illegible]

శ్రీ వెంకటరావుగారి భౌతిక దేహానికి, నివాళులు అర్పించిన ప్రముఖుల జాబితా [illegible] లోను, వారి స్వగ్రామమైన ముక్కామలలో నేటి రాత్రి అంత్యక్రియలు జరుగుతాయి

అంతిమ యాత్ర

నేటి ఉదయం 7-30 గంటలకు శ్రీ వెంకటరావుగారి భౌతిక దేహాన్ని, ముఖ్యమంత్రి, వారి అనుయాయులు బయటకు తీసుకువచ్చి, పూలతో కప్పబడిన ఒక మోటారు శకటంలో ఉంచారు.

పై వాహనం సరిగా, 7-40 నిమిషాలకు మంత్రిగారి భవనంనుంచి బయలుదేరి విజయవాడ, ఏలూరుల మీదుగా అమలాపురానికి ప్రయాణం సాగించింది.

ఎగువ సభ సభ్యుల విచారం

హైదరాబాద్, మార్చి 28

శ్రీ కళా వెంకట్రావుగారి అస్తమయం పట్ల ఎగువసభ తీవ్రసంతాపం ప్రకటించినది. ఆయనకుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సభ ఏకగ్రీవంగా సంతాప తీర్మానాన్ని ఆమోదించి వాయిదాపడినది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు. కళాశాల పదలి శ్రీ కళా దేశాభ్యుదయానికి ఎలాంటి బడినదీ ముఖ్యమంత్రి వివరించారు. గతనాలుగు దశాబ్దాలుగా శ్రీ కళానిర్విరామ కృషిచేశారని ఆయన అన్నారు. శ్రీ వెంకట్రావుగారు ఆరోగ్యాన్ని కూడా లక్ష్యపెట్టకుండా శ్రమిస్తుండేవారని చెప్పటానికి ముఖ్య మంత్రి ఇటీవల అసెంబ్లీలో జరిగిన ఒక సంఘటనను పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతుండగా శ్రీ వెంకట్రావు గారికి నృత్యతప్పుతున్నట్టుగా అనిపించి మాట్లాడలేక పోయారు. అతిమూత్ర వ్యాధి కారణంగా ఆయన మరి బలహీనమైనారు. అయినా శ్రీ వెంకట్రావుగారు విశ్రాంతి తీసుకోవాలని ప్రయత్నించ లేదు అని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

జైలు వాసం చేస్తున్నపుడు పుస్తకాలే ఆయనకు తోడుగా ఉండటం జరిగేదనీ, విద్యార్థి లాగా ఆయన చదువుతుండే వారనీ ముఖ్య మంత్రి అన్నారు కాంగ్రెస్ పట్ల గల భక్తి శ్రద్ధలు శ్రీ కళా వెంకట్రావుగారిలో మరో విశిష్టత అని ముఖ్య మంత్రి అన్నారు, 1942వ సంవత్సరంలో మహాత్ముని పిలుపును పురస్కరించుకుని శ్రీ వెంకట్రావుగారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన, ప్రజలను ఉత్తేజపూరితులను చేయగల ఒక సర్క్యులర్‌ను జారీచేశారనీ, బ్రిటిష్ పార్లమెంట్‌లో ఈ సర్క్యులర్ ప్రసక్తి వచ్చి, రచయిత ఎవరన్నపుడు చేసిన పనిని ఒప్పుకోటానికి శ్రీ కళా వెనుకాడ లేదని కూడా ఆయన అన్నారు.

భూ సంస్కరణలను అమలు జరపటం ఆయన ఆశయమనీ, అయితే భూ పదనుగ్రహం భిన్నంగా ఉన్నదనీ ముఖ్య మంత్రి అన్నారు.

ప్రతిపక్ష నాయకుని విచారం

ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం మొహియుద్దీన్ (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ, శ్రీ వెంకటరావు గారి మరణం కాంగ్రెస్ పార్టీకేగాక ప్రజలందరికీ నష్టదాయకమని అన్నారు. ప్రభుత్వాన్ని సామర్థ్యంతో సమర్థిస్తుండేవారనీ, కష్టనిష్ఠురాలను ఆయనదృష్టికి తీసుకుపోతే నిష్పాక్షికంగా పరిష్కరిస్తుండేవారనీ, తాను తన పార్టీ కూడా ఆయనను అభిమానిస్తున్నామనీ శ్రీ మొహియుద్దీన్ అన్నారు.

1942 వ సంవత్సరంనాటి శ్రీ వెంకట్రావుగారి సర్క్యులర్ దేశ యువకులను ఉత్తేజితులను చేసినదని శ్రీ రాఘవదాస్ (డి. సి) అన్నారు.

ప్రతి ఒక్కరినీ పసిపిల్లలను సాకినట్టు చూసే శ్రీ వెంకట్రావు గారి పట్ల గౌరవానికి శ్రీ పి. వెంకట నారాయణ (ప్రజాపార్టీ) గారు జోహారులర్పించారు.

శ్రీ గోవిందరాజులు నాయుడు గారు శ్రీ వెంకట్రావుగారి ధైర్య

(మిగత 4వ పేజీలో)

ఆంధ్రజనత
అత్యంత విషాద వార్త

ప్రభుత్వ భవనాలమీద జెండాలు విచార వదనాలతో తలలు క్రిందికి దించాయి. ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడ్డాయి.

కళా వెంకట్రావు గారు చనిపోయారన్న వార్త రాష్ట్రం అంతటా పొగలాగ వ్యాపించి ప్రతి వ్యక్తినీ విచార మేఘాలు ఆలుముకున్నాయి.

ఈ విచారాన్ని మాటలలో చెప్పటానికి వీలులేదు. ప్రజా జీవితాన్ని చక్కదిద్దుతున్న ఒక వ్యక్తి హఠాత్తుగా ఆ ప్రజల మధ్యనుంచి అదృశ్యమైనప్పుడు సముద్ర గంభీరమైన ఆ విచారాన్ని మాటలలో చెప్పటం ఎలాగ? హద్దుమీరిన విచారానికి మాటలు లేవు.

కళా వెంకట్రావుగారు అస్తమించి రాష్ట్ర చరిత్రలో మహోజ్వలమైన ఒక అధ్యాయాన్ని వెంట తీసుకొని వెళ్ళిపోయారు. సంకల్ప సిద్ధుడు కనుక ఆయన మట్టుకు ఆయన ధన్యుడే. మనం మాత్రం విచారంలో మిగిలిపోయాం.

ఈ విచారం ముఖ్యంగా యువతరానిది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు ఏకమై మనం కలలు కన్న విశాలాంధ్ర రాష్ట్రం సిద్ధించినప్పటికీ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు ఇంకా ఒక స్థిమితత్వానికి జేరలేదు. ప్రత్యేకించి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు ఇంకా అస్తవ్యస్తంగానే ఉన్నాయి. ఇదిగాక నవ్యాంధ్ర రాష్ట్రం అభివృద్ధికి సంబంధించి అనుభవజ్ఞులు, పరిపాలనాదక్షులైన వ్యక్తుల సహాయంతో నెరవేర్చుకోవలసిన కార్యక్రమాలు గూడా బోలెడన్ని ఉన్నాయి. ఇట్టి పరిస్థితుల్లో అగ్రనాయకత్వానికి చెందిన వ్యక్తులు ఒక్కరొక్కరే మనల్ని విడిచి వెళ్ళిపోవటం ఘోరమైన దురదృష్టమే.

శ్రీ సంజీవ రెడ్డి గారు అన్నట్టు కళా వెంకట్రావు గారు ప్రకాశం తర్వాత ప్రకాశం అంత మనిషి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం, స్వాతంత్ర్య పోరాటం విషయాలు అలా ఉంచి పరిపాలనా దక్షతలో శ్రీ వెంకట్రావుగారు ఒక విధంగా ఆయనని మించిన వాడనటంలో అతిశయోక్తి లేదు.

సత్యాగ్రహ పోరాటం నాటి అనుభవాలు, జైళ్లు, లాఠీ దెబ్బలు, ప్రకాశం శిష్యరికం, మంత్రి పదవులు, జమీందారీ రద్దు చట్టం ఇవన్నీ కలిసి శ్రీ కళా వెంకట్రావుగారు గతానికీ, ప్రస్తుతానికీ మధ్య వారధి లా విస్తరించుకున్న పరిపూర్ణమైన మనిషి.

ఈయన నిష్క్రమణ తో రాష్ట్రంలో "పెద్దవాళ్ళ తరం" ఇంచుమించు అంతరించి ఇక ప్రజా జీవితాన్ని నిర్దేశించ వలసిన భారం ప్రస్తుతం ఉన్న యువ నాయకులదే. అగ్ర నాయకుల సాన్నిహిత్యంలో గడించిన అనుభవాలను ఆదర్శంగా పెట్టుకొని రాష్ట్ర భవితవ్యాన్ని వీరు చక్కదిద్దాలి.

చరలకు రంగు వేయటం మాప్రత్యేకత
పైషన్స్ ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

వస్త్రాలకు ధరలు నిర్ణయించి ఉంచిన ఒక ఒక షాపు
విజై సేల్సు ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్, మొదటి అంతస్తు
సుల్తాన్ బజార్, ఫోన్: 5427, హైదరాబాద్
(A.A.)

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు
హైదరాబాద్ బ్రాంచ్: 712, సెంట్రల్ బ్యాంక్

నాగపూర్ తీర్మానాలు గాంధీజీ అభిప్రాయాలకు ప్రతిబింబాలు మాత్రమే

వాటిపై విమర్శలు చేయటం ఆశ్చర్యకరంగా ఉన్నదని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

బొంబాయి, మార్చి 27

స్వాతంత్ర్యోద్యమం రోజులలో ప్రతి వ్యక్తి కలలు కన్న విధంగా భారతదేశం స్వరూపాన్ని మార్చగలగాలంటే సోషలిస్టు లక్ష్యాన్ని [illegible]చటమే ఏకైక మార్గమని, అందుకే కాంగ్రెస్ [illegible] సోషలిస్టు వ్యవస్థా సమాజాన్ని స్థాపించాలని తలపెట్టినదని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ ఉద్ఘాటించారు.

"నేను సోషలిస్టును. ఎందుకంటె ఈనాడు నా దృష్టియందున్న విధంగా దేశ స్వరూపాన్ని మనం మార్చగలగాలంటే సోషలిజం ద్వారానే అది సాధ్యమవుతుంది" అని ఆమె అన్నారు.

"ఫ్రెస్‌గిల్డ్ ఆఫ్ ఇండియా" వారు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తున్న సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీ పై విధంగా అన్నారు.

ఖూ సంస్కరణ గురించి నాగపూర్ కాంగ్రెసు మహాసభ ఆమోదించిన తీర్మానాలపై ఉద్యమాలు లేవదీయబడటం ఆశ్చర్యకరంగా ఉన్నదని ఆమె అన్నారు. ఆతీర్మానాలలో కాని ద్వితీయ ప్రణాళికలలో కాని స్వాతంత్ర్యోద్యమం రోజుల్లో గాంధీజీ దేశం ముందు ఉంచిన విషయాలేమీ లేవని ఆమె అన్నారు.

ప్రస్తుతం కాంగ్రెస్ స్థాపించదలచిన సహకార సేవా సంఘాలే ముందు సహకార వ్యవసాయానికి దారితీయగలవని ఆమె ఆశాభావాన్ని ప్రకటించారు. కాని ఏ పథకాన్నైనా ఇష్టం లేనివారిపైన బలవంతంగా రుద్దాలన్న ఆలోచన కాంగ్రెస్‌కు లేదని ఆమె అన్నారు.

సేవా సహకార సంఘాల గురించి తీర్మానం ఆమోదించిన నాటినుంచి ఆ పథకం విషయం తెల్పాలని కోరుతూ దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి అనేక లేఖలు వస్తున్నాయని ఆమె పేర్కొనారు.

నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాలను అమలు పరచటానికి ఇంతవరకు పెద్దగా కృషేమీ జరగలేదని శ్రీమతి గాంధీ అన్నారు. ఈ తీర్మానాలను పేర్కొనంతబాగా అమలు పరచటం ఎలాగనే విషయాన్ని నిర్ణయించి, అందుకుగాను కార్యకర్తలను సిద్ధపరచటం తమ ప్రథమ కర్తవ్యమని ఆమె అన్నారు.

హైద్రాబాద్ జైలులోని ముస్లిం ఖైదీలు

హైద్రాబాద్, మార్చి 27

హైద్రాబాద్ సెంట్రల్ జైలులోని ముస్లిం ఖైదీలను సాయంత్రం పూట జైలులోని మసీదులో ప్రార్థనలు జరుపుకుండా చేస్తున్నారనీ, ఆ విధంగా చేస్తే రోల్ కాల్‌కు భంగం ఏర్పడుతుందనీ జైలు అధికారులకు అందిన ఉత్తరువుల వల్లంఘన జరుగుతుందని అవిధంగా నిర్బంధిస్తున్నారనీ, ఎవరైనా ప్రార్థనకు గల తమ హక్కును గురించి పట్టుపడితే అట్టి ఖైదీలను ఏకాంతపు గదుల్లో వేసి, కాళ్ళకు యినుప కడ్డీలు కడుతున్నారనీ హైద్రాబాదులో సమాజపై నిర్బంధాలు అనే శీర్షికతో 1959 ఫిబ్రవరి 19వ తేదీలో కొన్ని పత్రికలలో పడిన వార్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గమనించింది కొందరు ముస్లిం ఖైదీలు నిరాహారదీక్ష సాగిస్తూ కూడా ఆ వార్తలో తెలుపబడింది. ఈ వార్త విషయమై ప్రభుత్వం విచారించగా 1955 నం॥ పు హైద్రాబాదు జైలు నియంత్రణల ప్రకారం గుంపు ప్రార్థనలు మామూలుగా అనుమతించుటకు అవకాశం లేకపోయినప్పటికీ, సెంట్రల్ జైలు ఆవరణలోనే మసీదు ఒకటి వున్నందున, మధ్యాహ్నంపూట ముస్లిం ఖైదీలు తమ యిష్టప్రకారం ప్రార్థనలు చేసుకోటానికి అనుమతించబడుతున్నారనీ సాయంత్రం 4 గంటల తరువాత మాత్రమే గుంపు ప్రార్థనల విషయంలో జాలజాలం నుండి కేవలం పరిపాలనా వ్యవహారాలదృష్ట్యా కొన్ని పరిమితమైన నిర్బంధాలు పెట్టవలసివచ్చిందనీ తెలిసింది తన బ్యారక్‌లోనే వుండి ప్రార్థన చేసుకోటానికి ఏ ఖైదీ మీద కూడా ఎట్టి అవరోధం లేదు. 16-2-1959 సాయంత్రం ముస్లిం ఖైదీనీ మసీదులోనికి వెళ్ళకుండా ఎవరూ అడ్డుపడలేదు కొందరు ఖైదీలు ఉత్తరువులను వుల్లంఘించి, నినాదాలు చేయటం, అల్లరి చేయటం ప్రారంభించినప్పుడు మాత్రం పరిస్థితిని అదుపులోకి తేవలసి వచ్చింది ఈ అల్లరి జరిపిన నాయకులను విడదీసి వేరుగా కొన్నాళ్ళపాటు వుంచి శాంతి భద్రతలను సంరక్షించ వలసిన అవసరం ఏర్పడింది. జైల్లో పరిస్థితి ప్రశాంతంగా వుంది. 27-2-59 నుండి ముస్లిం ఖైదీ లెవరూ నిరాహార దీక్ష వహించలేదు.

క్షిపణులను కంట్రోలు చేసే కొత్త పరికరం

ఓ హైయో స్టేట్ యూనివర్శిటీ ఎలక్ట్రికల్ ఇంజనీరు ఒక సూపర్ వైజరీ కంట్రోలు ట్రాకింగ్ విధానాన్ని కనిపెట్టారు. విమాన విధ్వంసక క్షిపణులు దీనివల్ల ఏమాత్రం గురి తప్పకుండా పని చేయ వీలవుతుందనీ, దీనిని తయారు చేయటానికి ఆట్టే ధనం ఖర్చు కాదనీ ఆయన అన్నారు.

గత నవంబరులో కానేవిధంగా ఈ విధానాన్ని అమెరికా విమానదళం వారిచేత కార్యాచరణలో పెట్టించినదని కాబల్ ఎల్. కాన్‌గ్రిఫ్ తెలియచేశారు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ గానూ, యూనివర్శిటీకి చెందిన అంటెన్నా లేబరేటరీ అసోసియేట్ సూపర్ వైజర్ గానూ ఈయన పని చేస్తున్నారు.

ఈ సాధనాన్ని ప్రస్తుతం ఆచరణలో ఉన్న మిసిల్ గైడెన్స్ సిస్టంకు జతపరచినట్లయితే, హంటర్ రాకెట్ గతి మార్పులను అతి సూక్ష్మంగా పర్యవేక్షించగలదని ఈ ఎలక్ట్రికల్ ఇంజనీరు అన్నారు.

విమాన విధ్వంసక క్షిపణులలో ఉపయోగింపబడే ఆటోమాటిక్ పైలట్ ట్రాకర్సును తయారు చేసేటందుకు అయ్యే ఖర్చు ఈ ఫ్యూజెజు, ఎలక్ట్రో-మెకానికల్ కంట్రోలు వల్ల "తగ్గిపోతుంద"ని కాన్‌గ్రిఫ్ అన్నారు.

రేడియో - రాడోమ్ అసెంబ్లీలు తయారు చేయటానికయే కాలం సంవత్సరాల నుండి నెలలకు ఈ పరికరం వల్ల తగ్గింపబడగలదని కూడా ఈ ఎలక్ట్రికల్ ఇంజనీరు తెలియజేశారు. క్షిపణులలోనూ, తదితర సాధనాలలోనూ ఉపయోగింపబడే అంటెన్నాల నాన్-కండక్టివ్ తొడుగులను రాడోమ్‌లు అంటారు.

ఆటోమేషన్‌లో మరొక మహత్తరమైన మెట్టు అని ఆలేబరేటరీలోని ఇతర ఇంజనీర్లు వర్ణించిన ఈ ఎలక్ట్రో-మెకానికల్ అడ్మినిస్ట్రేటర్‌ను, మున్ముందు జలాంతర్గామి యుద్ధాలు, మానవ సహాయం లేకుండా పని చేసే టాంకులు మహా సముద్రాలలో పయనించే ప్రయిటర్లు, టాంకర్ నౌకలలో ఉపయోగించ వీలవుతుందని వ్యక్తం చేశారాయన.

యూనివర్శిటీ అంటెన్నా లేబరేటరీలో పరిశోధనలు చేయబడుతున్న వివిధ "కంట్రోల్ సిస్టం" లలో ఈ సాధనం కూడా ఒకటని ఈయన వివరించారు.

ఐదేళ్ళ క్రితం కాన్‌గ్రిఫ్ కనిపెట్టిన అప్లిమైటింగ్ కంట్రోలు సిస్టంలాంటి ఒక కంట్రోలరును ఒక బెల్జియన్ చమురు శుద్ధి కర్మాగారంలో ఉపయోగిస్తున్నారు. క్షిపణు (మిసిల్స్)ల ఈపయోగార్థం ఆయన కనిపెట్టిన ఈ చిన్న పర్యవేక్షణ సాధనానికి ముందు అప్లిమైటింగ్ కంట్రోలరు కనిపెట్టబడింది

ఈ యూనివర్శిటీ రిసెర్చి ఫౌండేషన్‌కు అమెరికా విమానదళం కాంట్రాక్టు మూలంగా ఈ నూతన సాధనం కనిపెట్టే అవకాశం లభించింది.

ఒక ఎనలాగు కంప్యూటర్‌తో ఈ సాధనాన్ని ప్రయోగించి చూచాననీ, ఇది చాలా "సరిగా పని చేసినదని కాన్‌గ్రిఫ్ అన్నారు. చిన్న తరహా సాధనం తయారు చేద్దామని ఈయన తగిన ఏర్పాట్లు చేశారు. కాని ఈయన తయారు చేసిన ఆచరణ యోగ్య నమూనా ఎనలాగ్ కంప్యూటర్ లా ఉంటుంది. రిసెర్చి అసోసియేట్ రాబర్టు బి. లాకరీ ఈ పరిశోధనలో నవోయకుడుగా పనిచేశారు.

పెద్ద ఎత్తున తయారు చేస్తే ఈ కొత్త సాధనం సుమారు 10 డాలర్లు మాత్రమే అవుతుందనీ "ఆటోమాటిక్ కంట్రోలు సర్వగుణ సమన్విత మైన సాధనం" అని కాన్‌గ్రిఫ్ వర్ణించాడు.

ఈ సూపర్‌వైజర్ కంట్రోలును ఆటోవిజన్ సెట్టులోని ఆటోమాటిక్ ట్యూనింగ్ పరికరంతో పోలుస్తూ ఈ ఒహైయో స్టేట్ ఇంజనీరు ఇట్లా అన్నారు.

"విద్యుత్ కంపనాలను శబ్దాలుగానూ పతిమగానూ మార్చగల శక్తి టెలివిజన్ సెట్టుకు గలదు లక్ష్యం పరిసరాల ప్రాంతాలలో మిసిల్‌ను పడేటట్టు చేయగల శక్తి ఆటోమాటిక్ ట్రాక్టరుకు

సంక్షిప్త వార్తలు

అలహాబాద్, మార్చి 27

జనవరి 22 వ తేదీనుంచి మూసివేయబడి ఉన్న "అవ్వుత్ బజార్" పత్రిక ప్రచురణ తిరిగి ప్రారంభించబడగలదని యాజమాన్యవర్గం నేడు ప్రకటించినది ఉద్యోగులకు, యాజమాన్యవర్గానికి మధ్య వివాదం వచ్చినందున ఉద్యోగులు సమ్మెకు పూనుకొనటం, తత్ఫలితంగా పత్రికను మూసివేయటం జరిగినది. ఇప్పుడు ఈ వివాదాన్ని ప్రభుత్వం జాతీయ ట్రిబ్యునల్ పరిష్కారానికి అప్పగించినందున ఉద్యోగులు తిరిగి విధిలోకి చేరటానికి సంసిద్ధతను ప్రకటించారు.

o o o o

బొంబాయి, మార్చి 27

మహాత్మాగాంధీసిద్ధాంతాలనుచక్కగా అర్థం చేసుకొని, వాటిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి ఆచార్య వినోబా భావే ఒక్కరేనని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అన్నారు. గ్రామదానోద్యమంలో ఆచార్య భావే చాలా వరకు విజయాన్ని సాధించారని ఆమె అన్నారు.

o o o

బొంబాయి, మార్చి 27

పార్లమెంట్ సభ్యుడు శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతలో బొంబాయి పురప్రముఖులు నేడిక్కడ సమావేశమై టిబెట్ మైత్రి సంఘాన్నొకదానిని స్థాపించారు.

o o o o

మద్రాసు మార్చి 27

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" ఎడిటోరియల్ సిబ్బందికి 1954 సంవత్సరపు వార్షిక ఇన్‌క్రిమెంట్ ఇవ్వాలని యాజమాన్య వర్గాన్ని ఆదేశిస్తూ పారిశ్రామిక ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పును మద్రాసు హైకోర్టు నేడు రద్దు చేసినది.

o o o o

కలకత్తా, మార్చి 27

ఏప్రిల్ 2 వ తేదీ నుంచి నాల్గు రోజుల పాటు ఇక్కడ జరగనున్న ఆసియా ఫిలాటెలిక్ మహాసభలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరు కాగలరని ఆశించబడుతున్నది ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి సందేశంతో ప్రారంభం కానున్న ఈ మహాసభలో ఆసియా ఫ్రికా దేశాల రాజకీయ ఆర్థిక సమస్యపై అనేక తీర్మానాలు ఆమోదించబడుతాయి.

o o o o

బాన్, మార్చి 27

1949 మొదలు 1957 వరకు పశ్చిమ జర్మనీ వైస్ ఛాన్సలర్‌గా ఉన్న హెర్ ఫ్రాంజ్ బ్లూచర్ నేట ఉదయం మరణించాడని పశ్చిమ జర్మనీ వార్తా సంస్థ తెలుపుతున్నది.

చనిపోయే టప్పటికి వెర్ బ్లూచర్ వయస్సు 69 సంవత్సరాలు.

వెంకటాపురం పోలీస్ పటేల్‌పై ఆరోపణలు

ఎగువ సభలో ప్రశ్న

హైదరాబాద్, మార్చి 27

ఆదిలాబాద్ జిల్లా వెంకటాపురం గ్రామం పోలీసు పటేలు ప్రజలను హింసిస్తున్నాడని ఆరోపిస్తూ బెల్లంపల్లి తాలూకా కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌కు ఒక మెమొరాండం సమర్పించినట్టు ఎగువ సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పి. గంగారాం (కమ్యూనిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ హోం మంత్రి శ్రీ కొండా వెంకట రంగా రెడ్డి చెప్పారు. ఆ ఆరోపణలపై విచారణ జరిపిన తర్వాత అవి పూర్తిగా నిరాధారమైనవని తేలినదని కూడా హోం మంత్రి అన్నారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్, మార్చి 26

మహిళా నవజీవన్ మండలి (రాజ్‌కోటి) ఎన్నికలు గత 20 వ తేదీన జరిగాయి. మండలి అధ్యక్షురాలైన శ్రీమతి ప్రేమలతా గుప్త ఎన్నికలను నిర్వహించారు. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సీతా యద్దవీర్ మండలి కార్యదర్శినిగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి గుమన్ కుమార్ కుమార్, ఉప కార్యదర్శినిగా శ్రీమతి సుశీలావర్మ ఎన్నికైనారు.

ఉన్నది. ఎలాగయితే ఆటోమాటిక్ ట్యూనర్ శబ్దాన్ని స్పష్టంగా వినిపించేటట్టు, చిత్రాన్ని స్పష్టంగా కనిపించేటట్టు చేయగలదో అలాగే ఈ సూపర్ వైజరీ కంట్రోల్ మిసిల్‌ను సరిగా అనుకొన్నచోట అంటే దానిలో ఒక వ్యక్తి కూర్చుని నడిపించినంత సూటిగా నడవేయగలదు

రేడియో ట్యూనింగ్‌లాంటి పనులు ఎలా సాధించగలిగారో శాస్త్రీయ పరిశోధించి తెలుసుకొని, తత్ఫలితంగా 1958 లో ఈ కంట్రోల్ వ్యవస్థాన్ని గురించి పరిశోధనలు చేయ ప్రారంభించారు.

మా సమస్యలు:

వ్యవసాయంలో కూలీలు, పాలేర్ల బానిసత్వం

(ఖూ సమస్యలకు సంబంధించి శ్రీ మాదల వీరభద్రరావు గారు వ్రాస్తున్న వ్యాసాలలో ఇది ఆఖరిది. రచయిత ఇందులో వ్యవసాయ కూలీలు, పాలేర్ల సమస్యలను గూర్చి చర్చించారు. —సం.)

పెద్ద ఖూ ఖామందులు, తమ ఖాముల్లో కొన్నిటిని కూలీ, పాలేర్ల ద్వారానూ, కొన్నింటిని కౌలుదార్ల మూలంగానూ సాగుచేయిస్తుంటారు. గ్రామాల్లో ఎక్కువవని చేస్తున్న పొలం లేని ఖూ కూలీ, పాలేర్లు వ్యవసాయంలో బానిసత్వానికి లోనౌతున్నారు. వాళ్ళు తమ దేశాల్లోని బానిసలు (Slaves) గా వీరిని అమ్మటానికి హక్కు లేదు గాని, ఆర్థిక బానిసత్వంలో అట్టేపెట్టి వుంచుతున్నారు. తక్కువ కూలీ రేట్లు యిచ్చి, పచ్చ కుంచాలతో కొలిచి, అప్పులు పెట్టి, వ్యూడల్ పెత్తనం యథేచ్ఛగా కొనసాగించుతున్నారు.

బానిస మనస్థత్వంతో గాక, సంతోషపూర్వకంగా పనివాళ్లు కృషి చేసినప్పుడే ధాన్యోత్పత్తి ఎక్కువ అవుతుంది. వ్యవసాయ జనాభాలో సగభాగంగా వున్న పేర్ల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొనలేదనే చెప్పాలి. ఇదివరలో రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపింది. దీనిని బట్టి హైద్రాబాద్ పల్లెల్లో నివసించే కుటుంబాలలో నూటికి 33.1 శాతం వ్యవసాయ కూలీలవి. వీరిలో నూటికి 20.8 శాతం సెంటు పొలం లేనివారు 100కి 12.8 శాతం బహుకొద్ది భూమి వున్నవాళ్లవి. వృత్తిదార్ల సంఖ్యతో కలిపితే యీ వీదల కుటుంబాల సంఖ్య గణనీయంగా వుంది.

రచన:

మాదల వీరభద్రరావు

తెలంగాణములో

1929-30 సం॥లో శ్రీ కేశవఅయ్యంగార్ "గ్రామీణ ఆర్థిక సమస్యల పరిశీలన" అనుగ్రంథం వ్రాశారు. దీనిలో తెలంగాణములోని 9 గ్రామాల వివరాలను గూర్చి యీ పట్టిక పొందుపరుస్తున్నాను.

గ్రామం	కుటుంబాల సంఖ్య	వ్యవసాయ కూలీకుటుంబాలు	కౌలుదార్లు	పాలేర్లు
1. ఘనాపూర్	170	130	—	55
2 కొండాపూరు	189	48	4	9
3. గూడూరు	227	123	41	143
4. చిన్న నాగారం	88	29	11	18
5. అమ్మపాలెం	208	80	176	—
6. గోకినేపల్లి	208	71	28	82
7 తేకుమళ్ల	328	133	91	56
8. భీమవరం	56	30	2	3
9. అచ్యుతాపురం	111	32	11	39
మొత్తం గ్రామాలు 9	1617	629	364	408
		43.5%	22.2%	25.0%

పై పట్టికను 1614 కుటుంబాలలో 625 కుటుంబాలు అనగా 43 వ్యవసాయ కూలీ కుటుంబాలు. 364 కుటుంబాలు 22.2% కౌలుదార్లవి. 408 కుటుంబాలు 25.0 శాతం పాలేర్లవి. ప్రతి 3 కుటుంబాలలో ఒక పాలేరు వున్నాడు. పాలేళ్ళంతా పెద్ద మొత్తాలలో అప్పులపాలైనున్నారు.

1950-51 సం. లోని గ్రామీణ ఆర్థిక సమస్యల పరిశీలనలో 36013 కుటుంబాలలో 674 కుటుంబాలు భూమి సమకూరినవైన, 15,177 కుటుంబాలు యితర ధరావత్తులపైన అప్పులకు లోనైయున్నవని తేలింది. మొత్తం అప్పు 54,52,663 రూపాయలు. అంటే ఒక్క కుటుంబానికి సగటున 151-7-0 అప్పు అని అంచనా వేశారు. అందుచేత 1929-30 ఆర్థికమాంద్యపు రోజులలో వుంటే 1950-51 సం. పరిస్థితిగూడా మెరుగుపడలేదని స్పష్టపడుతున్నది తెలంగాణాలో వారసత్వంగా తరతరాలనుండి అప్పులున్నాయి. పుట్టిన కొడుకు యజమానికి జీతగానిగా పుండిపోతాడు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఆకరయాన్ యిచ్చిన లెక్కల ప్రకారం ప్రత్యేక వ్యవసాయ కూలీలలో 1279 కుటుంబాలలో 337 పూర్తి అప్పులలో మునిగి తేలుతున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో

శ్రీ బి. వి. నారాయణ స్వామి 1939-45 సం. రాలలో విచారణ గావించి కూటికి 25.5 శాతం కొత్తగా అప్పులపాలైనారని, 15.5 శాతం వున్న అప్పులు పెరిగినవని తమ నివేదికలో వ్రాశారు. ఒక్కొక్కరికి 408 రూపాయలు పెరిగినవనీ, అందరికంటే వ్యవసాయ కూలీల అప్పులు పెరిగినవనీ తేల్చారు. వీరానికి 11 గంటల పనిచేస్తున్నారు వీరు. మా సత్తెనపల్లి తాలూకాలోని 11 గ్రామాలలో భూ సంబంధాల లెక్కలు కొన్ని తయారు చేశాము ఒక్క తాలూకాలోని లెక్కలనుబట్టి, సామాన్యీకరణ చేయుట సరియైనది కాకపోయినా, ఎవరెంత శాతం వుండి వుంది సత్వర భూసంస్కరణలు అమలు జరుపుట ద్వారా బంజరు భూములను సేవ్యానికి కిచ్చుటద్వారా, చిన్న కుటీర పరిశ్రమలు నెలకొల్పుట ద్వారా సహాయం చేయవలసి వుంది. కూలీ, పాలేర్లు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే యీ భూస్వాములు, వ్యూడల్ పెత్తనాన్నుండి బయటపడగల్గేది. వ్యవసాయ కార్మికులు, పాలేర్ల జీవనభృతికి కావలసిన కనీస జీతాలను పొందటానికి, వారికి ఉచితమైన పనులు కల్పించడానికి, అన్యాయపు అప్పులను రద్దుపరచడానికి చట్టరీత్యా సహాయపడాలి. వ్యవసాయంలోని యీ అర్ధ బానిసత్వంనుండి విడిపడినప్పుడే హృదయపూర్వకంగా అధికాహార ఉత్పత్తికి కృషి చేయగలుగుతారు.

జడ్‌చర్లలో అంబర్ చరఖాల పంపిణీ

హైదరాబాద్, మార్చి 27

మార్చి 10 వ తేదీ జడచర్ల కేంద్రంలో శిక్షితులకు అంబర్ చరఖాలను యిచ్చిన సందర్భములో ప్రసంగిస్తూ చరఖా వల్ల ఉత్పత్తిశక్తి హెచ్చుటమే కాక, దేశంలోని నిరుద్యోగ సమస్య చాల వరకు పరిష్కారమైందని జిల్లా కలెక్టరుగారు పేర్కొన్నారు. త్వరలోనే యిక్కడ ఒక కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకు ప్రారంభిస్తారని, గ్రామస్థుల అవసరాలు అప్పుడు సులభంగా తీరుతాయనీ ఆయన ప్రకటించారు.

జంట నగరాల రెంట్ కంట్రోలర్

హైదరాబాదు, మార్చి 27

జంట నగరాల మునిసిపల్ సరిహద్దుల లోపల శ్రీ నరసింగ్ రావ్ గారి స్థానే 20-3-1959 నుండి శ్రీ పి. నరేశ్వర రావుగారు 1954 సం. పు హైదరాబాదు యిండ్ల-అద్దె, తొలగింపు, కౌలు-కంట్రోలు చట్టం క్రింద కంట్రోలర్‌గా నియమితులైనారు.

అణుశక్తి చోదిత విమానం

వాషింగ్టన్, మార్చి 28

అణుశక్తి చోదిత భారీ విమానం ప్రాథమిక నమూనా తయారు చేయటానికి జనరల్ డైనమిక్స్ కార్పొరేషన్ తాలూకు కాన్వయర్ విభాగాన్ని ఎంచుకున్నట్లు వైమానికదళం ప్రకటించింది.

ఈ విమానం నమూనా పరిశీలన, నిర్మాణంగురించి కాన్వయర్, జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ న్యూక్లియర్ ప్రొపల్షన్ విభాగంతో కలిసి పని చేస్తుంది.

గ్రామం	మొత్తం కుటుంబాల సంఖ్య	పట్టాదార్ల కుటుంబాలు	కూలీవృత్తి దార్ల కుటుంబాలు	పాలేర్లవి
1. పాలడుగు	500	320	180	120
2. డోకిపర్రు	366	230	126	4
3. మాదల	795	808	540	70
4 యిరుకుపాలెం	194	94	100	28
5. రెంటపాళ్ళ	629	274	389	87
6. పణిదేరం	615	327	280	42
7. గుడిపాడు	628	460	168	28
8. వన్నాయపాలెం	190	174	16	—
9. చౌట పాపాయపాలెం	97	34	66	8
10. అవులవారిపాలెం	145	105	40	8
11. బాలేమర్తి	170	41	129	10
	4313	2364	1946	399
శాతం			45.2%	

4313 కుటుంబాలలో 1946 అనగా 45.8% వ్యవసాయ కూలీ కుటుంబాలు వృత్తిదార్లవి. చాకలి, వడ్రంగి, సాలీలు వగైరా చేతివృత్తులవారున్నారు. ప్రతి 9 కుటుంబాలకొక పాలేరు అని కనుపిస్తున్నా కొద్దిమంది భూస్వాముల దగ్గర ఎక్కువ వుంటున్నారు.

కూలీలకు కనీస కూలీరేట్ల నిర్ణయం అన్నిచోట్ల లేదు. ఋణ పరిష్కారపు ఏర్పాట్లు లేవు ఇలానే పాలేర్లస్థితి శోచనీయంగా వుంది. ధాన్యోత్పత్తికి ఆధారభూతమైన వీరి విషయంలో శ్రద్ధ వహించుట జరుగుటలేదు. ఈ ప్రణాళికా కాలంలో గూడా కూలీ, పాలేర్ల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడలేదు ఈ నిరవధ్యాలు బ్రతుకుట కవసరమైన పని నిర్వహించుట ముఖ్యమైన కర్తవ్యం

మధురలో జన సమూహంపై బాష్ప వాయు ప్రయోగం

మధుర, మార్చి 27

మధుర మునిసిపల్ ఆఫీసు ముందు ప్రోగయిన జన సమూహంపై పోలీసులు ఈ రోజున బాష్ప వాయువు ప్రయోగించారు,

మధురలో నిన్న మునిసిపల్ ఎన్నికలు జరిగాయి, ఈ రోజున మునిసిపల్ ఆఫీసులో ఓట్ల లెక్కింపు జరుగుతుండగా సుమారు 8 వేల మంది జనం ప్రోగయ్యారు. ఈ జన సమూహంవల్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. పోలీసులు రోడ్డుపై నుంచి జనాన్ని పక్కకు పంపివేయటానికి ప్రయత్నించగా జనం రాళ్ళు విసిరారని, అందువల్ల కొందరు పోలీసులతో పాటు జనంలో ఇద్దరికి కూడా దెబ్బలు తగిలాయని తెల్సున్నది.

అప్పుడు పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించారు గాయపడిన వారిని ఆస్పత్రికి పంపించారు అంతకుముందు పోలీసులు జనంలో టపాకాయలు పేల్చిన వారెవరనికి ఒక్కరిని అరెస్టు చేశారు.

పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నది

సంగీత భూషణ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మార్చి 28

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ఆధ్వర్యంలో 1958 డిసెంబర్ నెలలో హైదరాబాద్ లో నిర్వహింపబడిన సంగీత భూషణ సర్టిఫికేట్ పరీక్షలో ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

హిందుస్తానీ గాత్ర సంగీతం

ఆనర్స్ డివిజన్: నం. 5 మాత్రమే.

పాస్ డివిజన్: 1, 2, 3, 4.

హిందుస్తానీ వాద్య సంగీతం

ఆనర్స్ డివిజన్: 10 మాత్రమే.

పాస్ డివిజన్: 6, 7, 8

కర్ణాటక గాత్ర సంగీతం

పాస్ డివిజన్: 13,14,15,16,17,18

కర్ణాటక వాద్య సంగీతం (వీణ)

పాస్ డివిజన్: 22 మాత్రమే.

కథక్ నృత్యం

ఆనర్స్ డివిజన్: 27 మాత్రమే.

పాస్ డివిజన్: 23, 24, 25, 26, 28, 29, 30, 31, 32.

భరతనాట్యం

ఆనర్స్ డివిజన్: 35 మాత్రమే.

పాస్ డివిజన్: 33 మాత్రమే.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, మార్చి 27

సేద్యపు నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు మార్చి 28వ తేదీ ఉ॥ 7 గం.కు జైలుదేరి సాహెబ్ నగర్, హైద్రాబాదు పశ్చిమ తాలూకా, వెళ్ళి రాత్రి 8-30 గంటలకు నగరానికి తిరిగి వస్తారు.

o o o o

పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ కె. విఠల్ రెడ్డి గారు మార్చి 29వ తేదీ. ము॥ 2-30 గంటలకు జైలుదేరి పాల్కుర్తి, కక్కులూరు ప్రాంతాలు పర్యటనకు వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి 9-45 గం.కు హైద్రాబాదు వస్తారు.

మధ్య పెన్నారు కాల్వలు

ముఖ్యమంత్రి పరిశీలన

హైద్రాబాద్, మార్చి 27

మార్చి 24 వ తేదీన ముఖ్య మంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి గారు మధ్య పెన్నార్ కాల్వలను, ఆనకట్ట స్థలాన్ని సందర్శించారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఏ. ఆర్. వెంకట్రామన్, జిల్లా కలెక్టరు శ్రీ యస్.ఆర్. రామమూర్తి, ఐ.ఎ.యస్. యింకా సూపరింటెండింగ్ యింజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ముఖ్యమంత్రి వెంటవున్నారు.

కాలవల వెంట అనేక చోట్ల ముఖ్యమంత్రి దిగి పనులు జరుగుచున్న ప్రదేశాలను పరిశీలించి కార్మికుల వేతనాలు మొదలగు వివరాలు అడిగి వారి యోగక్షేమాలను విచారించారు, ఉత్తరపు కాల్వ 20 మైళ్లవరకు, దక్షిణపు కాల్వ 50 మైళ్లవరకు పోతుంది.

ప్రస్తుతం కాలువల పనిలో రెండు మూడువందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. నీటి సౌకర్యాలు, చవుకదుకాణాలుఏర్పరచి, ఇంకాఎక్కువమంది కూలీలను పనిలోకి ఆకర్షించాలని సూచింపబడింది. తుంగభద్ర ఎగువ కాలువ పథకం ప్రథమదశలో మొత్తం రు.18 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

అనంతరం ముఖ్య మంత్రి మార్కుట్ల గ్రామం సందర్శించారు. అక్కడి సభలో ప్రసంగిస్తూ రిజర్వాయరు నిర్మాణం వల్ల నష్టపడిన రైతులకు పరిహారం యివ్వబడుతుందని ముఖ్యమంత్రి శాసన సభ్యులు శ్రీయుతులు అంతిరెడ్డి, టి. రామచంద్రారెడ్డి గార్లు హామీ ఇచ్చారు.

అమ్మకం పన్ను సవరణ బిల్లుకు ఎగువసభ ఆమోదం

హైదరాబాద్, మార్చి 27

ఆహార ధాన్యాలపైన, నియ్యంపైన అమ్మకంపన్ను రద్దుచేసినపక్షంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రెండు కోట్ల రూపాయలు తగ్గిపోతుంది గనక పన్ను రద్దు చేయటం సాధ్యం కాజాలదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు ఎగువసభలో అన్నారు.

1957 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకంపన్ను చట్టాన్ని సవరించటానికి ఉద్దేశించిన బిల్లు పై చర్చకు సమాధానమిస్తూ సుదీర్ఘంగా శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఆహార ధాన్యాలు, నియ్యంపైన అమ్మకంపన్ను [illegible] మన రాష్ట్రంలో వసూలు [illegible] మొత్తంలో కలిపి [illegible] నగరంలో [illegible] చేయబడుతున్నంతకూడా [illegible] అన్నారు.

[illegible] గంటల చర్చ అనంతరం ఎగువసభ బిల్లును ఆమోదించినది.

శ్రీ వి. జి. దేశ్ పాండేకు ఆరు నెలల కఠిన శిక్ష

వారణాసి, మార్చ

కిచ్చితంగా ఆఖరి వారం
సెసిల్ బి. డీమిల్లీ సమర్పించు
ది టెన్ కమాండ్‌మెంట్స్
"THE TEN COMMANDMENTS"
PLAZA ప్లాజా
సికిందరాబాద్
ఫోన్: 6555
నేడు, ఉ॥ 10-15 గంటలకు ప్రత్యేక ఆట

ప్రకటన

1955 వ సంవత్సరపు హెచ్. ఎమ్. సి. చట్టంలోని 480 వ సెక్షను ప్రకారం ప్రజలందరూ తెలుసుకొనడానికిగాను ఇదుమూలముగా ప్రకటించడమేమనగా, హెచ్. ఎమ్. సి. నగరహద్దులలోపున భవన నిర్మాణాలకును లేఔట్ మొదలైన వాటికి ప్లాన్లను లైసెన్సు పొందిన సర్వేయర్లద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. 1959 ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఈ పద్ధతి అమలులోనికి వస్తుంది. ఈ పద్ధతి అమలు పరచబడిన తర్వాత, దిగువ తెల్పిన లైసెన్స్ సర్వేయర్లు గాకుండా ఇంకెవరు తయారు చేసినా అట్టి ప్లానులు తిరస్కరింపబడవు.

క్ర.సం.	పేరు	తరగతి	భవనం విలువ	చిరునామా
1.	శ్రీ ఎమ్ మణిక్	"ఎ" తరగతి	మితం లేదు	హెచ్.నెం. 4-1-575 ట్రూప్ బజార్, హైదరాబాద్.
2.	శ్రీ ఎన్.వి. అనంతస్వామి	"ఎ" తరగతి	డిటో	హెచ్.నెం. 4-6-465 ఇసామియా బజార్, హైదరాబాద్.
3.	శ్రీ ఘాన్ మొహియుద్దీన్	"బి" తరగతి	రు. 15,000/- వరకు	III C-2-752. శివ్ మీ గంజ్, దూద్ బౌలీ, గేటులోపల, హై కా. హెచ్.నెం. 426, లైగాన్‌పల్లి నవాబు దేవిడి ఎదుట, భత్ దర్వాజా లోపల, హైదరాబాద్.
4.	శ్రీ మహ్మద్ యూసుఫ్ ఉద్దీన్	"బి" తరగతి	డిటో	
5.	శ్రీ పి. పంటయ్య	"సి" తరగతి	రు. 10,000/- వరకు	ఇసామియా బజార్ మార్కెట్ ఎదుట, హైదరాబాద్.
6.	శ్రీ ఎమ్. ఎ. అలీమ్	"సి" తరగతి	డిటో	హెచ్.నం: 9-2-863, రహమత్ నగర్, కాచీగూడ, హైదరాబాద్ బ్రాంచ్ ఆఫీసు నెం. (1) 14-5-409, బేగం బజార్, బ్రాంచ్ ఆఫీసు నెం. (2). హెచ్. ఎమ్. సి. వద్ద.
7.	శ్రీ మహబూబ్ అలీ	"సి" తరగతి	డిటో	దారుల్ షిఫా, హెచ్.నం 21-2-269 బజార్ ఘన్సీ బజార్.

(సం) ఛీఫ్ కమిషనర్,
హెచ్. ఎమ్. సి. హైదరాబాద్.

ముద్రణ * వ్యాసాలు
లేఖనము * ర్యాపింగ్‌లకు
సిర్పూరు
కాగితమును
ఉపయోగించండి
ఆర్ట్ పేపర్, క్రోమోబోర్డ్‌లతోసహా అన్ని రకములైన
కాగితములను తయారు చేయువారు
క్రీమ్‌లెయిడ్, కలర్ ప్రింటింగ్
మా ప్రత్యేకత
ది సిర్పూర్ పేపర్ మిల్సు
లిమిటెడ్
సిర్పూర్-కాగజ్‌నగర్, సెంట్రల్ రైల్వే

నక్షత్ర ఫలితాలు

టి. యస్. పి. శాస్త్రి

మార్చి 29 నుంచి ఏప్రిల్ 4 వరకు

ధరలు:- వెండి, బంగారాలు నిలకడ ఉండవు. ప్రత్తి, నూలు 30 వరకుండి. 31 నుంచి తేజి. నూనెలు, వేరుశెనగ పప్పు మరి ధాన్యాల అపరాలు మార్పులుండవు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

లోగడకన్నా యీ వారం ఉత్సాహంగా ఉంటుంది. బంధుమిత్రాదులతో కులాసాగా గడుపుతారు. వస్తు, వాహనాలకోసం డబ్బు ఖర్చుచేస్తారు. డబ్బు లావాదేవీలలో లాభం కలుగుతుంది. ఒక పెద్ద వ్యవహారంలో మీ సాత్వం, సహాయం అవసరముంటుంది. నూతన పరిచయాలు చేస్తారు. గవర్నమెంటు పనులు అధికారుల సహాయంతో పూర్తి చేస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. బంధువృద్ధి కల్గుతుంది. సంఘ కార్యాలు అనుకూలంగా సాగును. గౌరవ, మర్యాదలు పెరుగును. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగంలో చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఫలించును. 29, 30, 31 చికాకులు, అనుమానాలు, డబ్బునష్టం, చోర భయం, 1 నుంచి 4 ధనప్రాప్తి, ప్రయత్నానుకూలత, ప్రయాణాలు, సంతోషం.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

మీరు ఈ వారంలో ఏ విధమైన బరువు బాధ్యతలు పట్టించుకోకుండా తప్పించుకు తిరుగుతారు. దానికితగినట్లు ఆప్తులు మీకు నీడలా ఉండి సహాయం చేస్తారు. స్థిరాస్తికి సంబంధించిన పనులు నిమిత్తం ప్రయాణం చేస్తారు. పిల్లలకు వస్తువాహనాలకు డబ్బు ఖర్చుచేస్తారు. డబ్బు రాబడి ఉంటుంది. సంఘంలో గౌరవం పొందుతారు. బంధువులనుండి అనుకూల వార్తలు వచ్చును. మీ వ్యవహారాలు కుటుంబంలో కొంత అలజడి రేగిస్తుంది. గాయాలు తగిలే అవకాశాలున్నవి. శుభకార్య విషయమైన ప్రయత్నాలు అనుకూలించును. వృత్తి వ్యాపారాలలో లాభం పొందుతారు. ఉద్యోగంలో లోటుండదు. 29 ఆప్తుల దర్శనం, పుణ్య కార్యాలు, 30 నుంచి 3 వివాదాలు, అనారోగ్యం, డబ్బు నష్టం, 4 కార్యజయం, సంతోషం.

మిధునం

(మృగశిర 3, 4 ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

మీకు ఏవిధమైన ప్రతికూలాలు లేకపోయినా మీ అనుమానాలవల్ల మనస్సు చెదరగొట్టుకుంటారు. విసుగుదల, కోపం పెరుగుతుంది. లౌకిక వ్యవహారాలలో గౌరవ మర్యాదలు పొందుతారు. డబ్బు చేతి కందుతుంది. దానిని వివిధంగా సర్దుబాటు చేయవలసి వస్తుంది. ఇతరుల పనులు నెత్తిన వేసుకొని బాధ్యతలు నెరవేర్చ లేక నిందలు పడవలసి వస్తుంది. కోర్టు కచ్చేరీ వ్యవహారాలలో మీ ఆలోచనలకు వ్యతిరేక ఫలితాలు వస్తాయి. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి. పిల్లల విద్యా విషయాలలో అశాంతి కల్గుతుంది. నిత్యావసర వ్యవహారాలలో శ్రమ చిక్కు అవకతవకల్ల పిసుగుకలు, వైరాగ్యత కల్గుతుంది. బంధు మిత్రుల శుభ కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు లోగడ కన్నా మేలుగా ఉంటాయి. ఉద్యోగంలో అనుకూల వార్త కోసం ఎదురుచూస్తూ ఉంటారు. 29 సంతోషం, విందులు, 30, 31 డబ్బు ఇబ్బందులు, కుటుంబ చికాకులు, 1, 2, 3 ధన లాభం, శుభవార్తలు, వస్తు వాహనాలు. 4 బంధు విరోధం, బద్ధకం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీకు పరోక్షంగా ఉండదు. కాని అనుకున్నంత ప్రోత్సాహంగా ఉండదు. డబ్బు చేతికందినా కుటుంబ ఖర్చులు పెరగడంవల్ల ఇబ్బంది పడవలసి ఉంటుంది. సంతాన సంబంధమైనఆలోచనలు పెరుగుతవి. మీరు ఎదురుచూస్తున్న సమాచారం రాకపోవడంవల్ల అశాంతి కలుగుతుంది. మీకు వస్తుందన్న సహాయం సమయానికి అందదు. స్పెక్యులేషన్‌వంటి సాహసకార్యాలకు దూరంగా ఉండండి. భ్రాతృవర్గంతో అభిప్రాయభేదాలు రాగల అవకాశాలున్నవి. మీకు దైవబలం ఉంది అందువల్ల ఎన్ని ఇబ్బందులున్నా పడవ మునిగిపోకుండా ఒడ్డుకు చేరుకుంటారు. వృత్తి వ్యాపారాలలో నూతన ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగంలో విసుగుదల కలుగుతుంది. 29 అనుమానాలు, అవమానం, 30 నుంచి 3 ప్రయాణాలు, ధనలాభం, పుణ్యకార్యాలు, సంతోషం, 4 అశీర్ణం, డబ్బు నష్టం, మనోభీతి.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈవారంలో ఆర్థిక సంబంధమైన ప్రోత్సాహం కలుగుతుంది. బంధువుల శుభకార్య సంబంధంలో అనుకూలత ఉంటుంది. మీరు కొంతకాలంగా కోరుతున్న సహాయం లభిస్తుంది. డబ్బు చేతికందుతుంది. ఖర్చులుకూడా ఎక్కువగానే ఉన్నా సద్వినియోగమౌతుంది. మీకు ఆప్తులుగా ఉండేవారు లేనిపోని ఆశలు కల్పించి అనవసరమైన వ్యవహారాలలో దింపే ప్రయత్నాలు చేస్తారు. అందువల్ల కొంతసేపు హుషారుగా ఉండడం చాలా అవసరం. కుటుంబంలో స్వల్ప చికాకులు కలుగు అవకాశాలున్నవి. సాధ్యమైనంతవరకు ఏ విషయాలలో జోక్యం కలుగచేసుకోకుండా తప్పించుకోండి. వృత్తివ్యాపారాలలో నిద్రాహారాలు లేకుండా శ్రమపడతారు. ఉద్యోగంలో అధికారుల సహాయం పొందుతారు. 29, 30, 31 బంధుమిత్ర విరోధం, అనుమానాలు, అశాంతి, 1 నుంచి 4 ప్రయాణాలు, ధనలాభం, పుణ్యకార్యాలు, ఉత్సాహం.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

మీకు యీ వారంలో వచ్చే మార్పులు కొంత ధైర్యాన్ని, ఆశను కలుగచేయును. చెదరిపోయి ఉన్న మనసుకు వెలుతురు కనపడుతుంది. శుభకార్యాలోచనలు నిర్ణయానికి వస్తాయి. చేతిలోకి వచ్చిన డబ్బు చాలక ఇతరుల సహాయం కోరవలసి ఉంటుంది పిల్లలను గురించిన ఆందోళన పెరుగుతుంది. కోర్టు కచ్చేరీ పనులయందు శుభసూచనలు కన్పడును. స్పెక్యులేషన్ వంటి తొందరపాటు పనులకుపరుగులెత్తవద్దు. స్థిరాస్తికి సంబంధించిన ఉపద్రవాలలో నుంచి బయటపడతారు. వృత్తివ్యాపారాలలో వెనుకటికంటె కొంత అభివృద్ధి కనపడుతుంది. ఉద్యోగం ప్రోత్సాహకరంగా ఉంటుంది 29 మనోధైర్యం, ఉత్సాహంతో సలహాలు 30 నుంచి 3 డబ్బు ఖర్చు, త్రిప్పట, వివాదాలు,అవమానం, 4 సంతోషం, శుభవార్తలు, అనుకూల సూచనలు.

తుల

(చిత్త 3,4 స్వాతి, విశాఖ 1,2,3)

ఈ వారం మీకు ఉత్సాహంగానే ఉంటుంది ఆదాయం పెరిగే అవకాశాలున్నవి. మీరు అనుకోకుండా మీ జీవిత పురోభివృద్ధి గురించి కొన్ని ఆలోచనలు జరుగును. అందుకు ఒక పథకాలలో ఉన్న వ్యక్తిని కలుసుకుంటారు. డబ్బు ఇబ్బందుండవు. దానధర్మాలు, చందాలు మొదలగునవి ఇస్తారు. వస్తువాహనాలకు డబ్బు ఖర్చు అవుతుంది. మీరు స్వనుభాన్ని మరచి ఎక్కువగా కృషి చేయడంవల్లఆరోగ్యం దెబ్బతినవచ్చు. మీ క్రింద పనిచేసే వారి సహాయం లభిస్తుంది. ప్రయాణాలు చేస్తారు వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండును ఉద్యోగంలో మార్పు ప్రయత్నాలు చేస్తారు. 29 అశాంతి, వృథా ఖర్చులు, బద్ధకం. 30,31 బంధుమిత్ర దర్శనం, శుభ వార్తలు, విందులు. 1 నుంచి 4 త్రిపుట వివాదాలు, కార్యాలస్యం. మనోభీతి.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీకు డబ్బు ఇబ్బందులు కొంతవరకు సర్దుకుంటాయి. అధిక ఆశ వల్ల తొందర పాటు పనులు చేయవద్దు. ఇతరుల పనులు నెత్తిన వేసుకొని బాధ్యతలు నెరవేర్చ లేక నిందలు పడవలసి వస్తుంది కోర్టు కచ్చేరీ వ్యవహారాలలో మీ ఆలోచనలకు వ్యతిరేక ఫలితాలు వస్తాయి. మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకోవాలి. పిల్లల విద్యా విషయాలలో అశాంతి కల్గుతుంది. నిత్యావసర వ్యవహారాలలో శ్రమ చిక్కు అవకతవకల్ల పిసుగుకలు, వైరాగ్యత కల్గుతుంది బంధు మిత్రుల శుభ కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు లోగడ కన్నా మేలుగా ఉంటాయి. ఉద్యోగంలో అనుకూల వార్త కోసం ఎదురుచుస్తూ ఉంటారు. 29 సంతోషం, విందులు, 30, 31 డబ్బు ఇబ్బందులు, కుటుంబ చికాకులు, 1, 2, 3 ధన లాభం, శుభవార్తలు, వస్తు వాహనాలు. 4 బంధు విరోధం, బద్ధకం.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఈ వారం మీకు సుఖం ఉండదు స్వంత పనులు మానుకుని ఇతరుల జవాబుదారీ వహించవలసి ఉంటుంది డబ్బుకు, గౌరవానికి లోటుండదు ప్రతి నిముషము ఒక బాధ్యత వదులుకొని తెచ్చిన కష్టమానుకునే సరికి మరొకటి సిద్ధంగా ఉంటుంది. భగవంతుడిచ్చిన దానితో తృప్తి పడి అనుభవించడానికి నోచుకోలేదు. మనసుకు,దేహానికి తీరిక ఉండదు. పిల్లల విద్యా విషయంలో శ్రద్ధ తీరుకునేందుకు సమయం దొరకదు. సంఘ వ్యవహారాలలో ఐక్యం కలుగచేసుకుంటారు. వృత్తి వ్యాపారాలలో ఆడంబరం ఎక్కువ. ఉద్యోగంలో విశ్రాంతి ఉండదు. 29 త్రిప్పటలు, దండుగ ఖర్చులు, బద్ధకం, 30, 31 గొప్ప అలోచనలు, ఉత్సాహం 1, 2, 3 కుటుంబ చికాకులు, ప్రయాణాలు, 4 ధనాదాయం, సంతోషం, పెద్దల దర్శనం.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3,4 శ్రవణం ధనిష్ఠ 1, 2)

ఇది మీకు విశ్రాంతి లేని అశాంతియకమైన కాలం. సంఘ రాజకీయాలలో గౌరవ స్థానం పొందుతారు. డబ్బుకు లోటుండదు. ఆడంబరం కోసం విరివిగా ఖర్చు చేస్తారు. కోర్టు కచ్చేరీ పనులు అనుకూలించును. స్థిరాస్తి అమ్మకం, కొనడం లాభిస్తుంది. పిల్లల కోసం వస్తు వాహనాలు కొంటారు. మీకు జీవితంలో గొప్ప అనుకూల మార్పులు కల్గే సూచనలు కన్పడును. బంధు, వృథా ఖర్చులు.

అమెరికాలో భారత చిత్రకళా ప్రదర్శనం

"వాషింగ్టన్ పోస్టు" పత్రిక ప్రశంస

వాషింగ్టన్, మార్చి 28

"ఇప్పుడిక్కడ ప్రదర్శించబడుతున్న ఇండియన్ పెయింటింగులను బట్టి, ఆధునిక భారత చిత్రకళ విలక్షణ స్థితికి వచ్చినట్టు కానవస్తున్నది" అని వాషింగ్టన్ పోస్టు చిత్రకళా విమర్శకురాలు లెస్లీ జడ్ అప్లోండర్ ఇటీవల వ్రాసింది.

"ఈ వారం వాషింగ్టన్‌లో జరిగిన ప్రదర్శనలలో కెల్లా అతి ముఖ్యమైన రెండింటిలో ఇదొకటి" అని ఆ మె వర్ణించింది. ఈ ప్రదర్శనకు మార్చి 16 వ తేదీ నాడు ఇండియా రాయబారి చాగ్లా ప్రారంభోత్సవం జరిపారు. అమెరికన్ యూనివర్సిటీ కాలూకు వాట్కిన్స్ గ్యాలరీలో దీనిని ఏర్పాటు చేశారు. ఎనమండుగురు ఇండియన్ ఆర్టిస్టుల పెయింటింగులు దీనిలో ప్రదర్శించారు.

తన సమీక్షలో మిసెస్ అప్లోండర్ ఈ ప్రదర్శన గురించి ఇంకా ఇలా వ్రాసింది. "స్వీయ పరిధులను అతిక్రమించ లేని ప్రాచీన పద్ధతుల రోజులు పోయాయి. మితిమీరిన అలంకారాలు దిద్దే రోజులుపోయాయి కన్ను,ముక్కు కనిపిస్తే చిత్రరచన అవుతుందనే రోజులు పోయాయి.

"కొన్ని సంవత్సరాల క్రిందట స్మిత్సోనియన్ ఇన్‌స్టిట్యూషన్‌లో జరిగిన పెద్ద భారత చిత్రకళా ప్రదర్శన కంటె ఇది ఒక మెట్టుపైన ఉన్నది. ఆధునిక భారత చిత్రకళను ప్రతిబింబిస్తున్నది కనుక ఇది చూడ ముచ్చటగా ఉన్నది.

"వెనక ఆ ప్రదర్శన జరిగినతరువాత నుంచి ఇండియాలో చిత్రకళ ముందువెనుకలకు ఊగిసలాడుతూ వచ్చింది. ఎలాగంటే, ఒకసారి అంతర్జాతీయ ఆధునిక కళా ప్రవాహంతో పాటు పురోగమిస్తూ, మరొక సారి సంప్రదాయసిద్ధ రీతులను, జానపద రీతులను అనుసరిస్తూంటేది.

"ఈ పెయింటింగులమీద తమ ప్రభావం ప్రసరించిన వాటిలో తెయినుల సూక్ష్మ శిల్పాలు, అట బొమ్మలు, జానపదకళ, అద్భుత అజంతా కుడ్య చిత్రాలు కలవు."

ఈ ప్రదర్శన మార్చి 29 వ తేదీ వరకు వాషింగ్టన్‌లో ఉంటుంది. తరువాత, అమెరికన్ ఫెడరేషన్ అఫ్ ఆర్ట్సు అధ్వర్యాన దీనిని అమెరికాలో వేరు ప్రాంతాలలో పదర్శిస్తారు.

వాషింగ్టన్, మార్చి 27

అల్జీరియాలో దౌత్య సంబంధాలు ఏర్పరచుకొనటానికి అమెరికా నేడు అంగీకరించినది.

మిత్రుల బాధ్యతలు పైన పడుతాయి వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగంలో సంతోష వార్తలు వింటారు 29 అధికార్ల దర్శనం, సంతోషం, ధనప్రాప్తి 30, 3 అనుమానం, శ్రమ, డబ్బు ఇబ్బందుల 1, 2, 3 ధనవృద్ధి, ప్రయాణాలు కార్యసిద్ధి. 4 కుటుంబ చికాకులు, అనారోగ్యం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీకు ప్రతిపని అయిపోయేటట్టు కనపడడం, చివరకి ఏదో ఆటంకాలు రావడం జరుగుతుంది. అధికార్ల మాటలు నమ్మి కొంతవరకు చిక్కు పడతారు మీకు చేతి కందుతుందనుకున్న పద్ధ మొత్తాలు సమయానికి రావు అందుకు కారణం మీరు ఎవరిని పూర్తిగా విశ్వాసంతో నమ్మరు. మనసులో ఒకటి, పైకి వకటి నటించే పాత్రధారులు. పెట్టుబడికి డబ్బు చాలక తికమకలు పడతారు. అయితే కాలబలం అనుకూలంగా ఉండటంవల్ల పెద్దచిక్కులు రావు. కుటుంబంలో అశాంతికరమైన సంఘటనలు జరుగును. వృత్తి వ్యాపారాలలో శ్రమ ఎక్కువ. ఫలితం తక్కువ ఉద్యోగంలో తృప్తి ఉండదు. 29, 30, 31 పట్టుదల, కార్యసాధన, డబ్బు ప్రయత్నాలు 1, 2, 3 వృథా ఆశలు, డబ్బు ఖర్చు, బద్ధకం, 4 పెద్దల దర్శనం, ఆదాయంలో పెరుగుదల.

మీనం

(పూర్వాభాద్ర 4,ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారం మీకు అన్ని విధములుగా ప్రోత్సాహం ఉంటుంది. అయితే శ్రమ ఎక్కువ. సుఖం ఉండదు. మీరు చేసే కృషి ఫలితాన్ని బంధు మిత్రులు అనుభవిస్తారు. డబ్బు రాబడి పెరుగుతుంది పిల్లలకోసం ఖర్చులు కూడా పెరుగుతాయి. బంధువులు వస్తారు. ఇతరుల వ్యవహారాలలో హామీలుండడం, మధ్యవర్తిత్వాలు వద్దు. స్థిరాస్తికి మరమ్మత్తులు చేయిస్తారు. విదిమందిలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి, వృత్తి వ్యాపారాలలో మీరు చేసే అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలించును. ఉద్యోగం సంతోషంగా గడిచి పోతుంది. 29 మనోభయం, వివాదాలు, 30 నుంచి 3 ధన ప్రాప్తి, కార్యజయం, దూరపు వార్తలు, గౌరవం, 4 త్రిప్పట, బద్ధకం, వృథా ఖర్చులు.

రేడియో వార్త

సోమవారం, మార్చి 30, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ(740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ [స్టా.రి.],6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సి. హెచ్. భీమశంకరరావు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 డి. సరోజ, 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 శాస్త్రీయ సంగీత్ [స్టా. రి.], 1-50 తెలుగులో వార్తలు, 2-00 సారంగి: నిలయ విద్వాంసుడు, 2-10 ఉర్దూలోవార్తలు, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-15 హిందీలో కార్యక్రమము, 7-00 తెలుగులో వార్తలు, 7-15 రూపకము [ఉర్దూ] 7-30 ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు: భారీ పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు [చర్చ], 7-45 మంచాల జగన్నాథరావు: వీణ, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సి. హెచ్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్ర సంగీతము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి,

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె [మిగతా 4వ పేజీలో]

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
శనివారం 28-3-59

సన్నబియ్యం పా॥	67-0-0	77-8-0
,, కా॥	58-0-0	65-0-0
దొడ్డు బియ్యం	55-0-0	56-0-0
బియ్యం అక్కుళ్లు	56-0-0	57-0-0
18 నెం. బియ్యం	57-8-0	60-0-0
గొప్పబియ్యము	51-0-0	52-0-0
తెల్ల జొన్నలు	39-8-0	42-0-0
చట్టి ,,	34-0-0	—
పనుపు	72-0-0	76-0-0
కందులు	65-8-0	67-4-0
ఎర్రకందులు చి॥	56-6-0	60-8-0
పెసలు	57-0-0	64-0-0
మినుములు	59-0-0	60-0-0
శనగలు	63-0-0	65-8-0
ఉలవలు	35-0-0	36-10-0
తెల్లము	55-0-0	60-0-0
మిర్చి	150-0-0	200-0-0
చింతపండు	105-0-0	120-0-0
ఉల్లిగడ్డ	14-0-0	16-0-0
గోధుమలు	75-0-0	82-0-0
,, ఎర్ర॥	67-0-0	67-8-0
,, మక్క	72-0-0	74-0-0
కుసుమలు	48-0-0	52-0-0
నువ్వులు	105-0-0	110-0-0
ఇలాతిపలుకు చి॥	61-0-0	63-0-0
ఇలాతిపలుకు పె॥	92-0-0	94-0-0
ఆముదాలు	60-0-0	60-6-0
పత్తిగింజలు	32-8-0	39-0-0
నూనె (సే॥12 కి)	17-0-0	—
కందిపప్పు పె॥	89-0-0	94-0-0
కందిపప్పు చి॥	80-0-0	84-0-0
మినపపప్పు	77-0-0	78-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
శనగపప్పు	79-0-0	80-0-0
సిరిశనగపప్పు	72-0-0	73-0-0
లంకపప్పు	65-0-0	66-0-0
ధనియాలు	108-12-0	131-4-0
ఇలాతికాయ	65-8-0	68-0-0

వెండి, బంగారం ధరలు

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

తేజంపు బంగారం	118 75
కిసాన్ మార్క్ బిల్లలు	119-25
వెండి తు॥ 100 కి	208-00
వెండి తు॥ 1 కి	2 05
నవరత్న	75-50

మీ మండుల అవసరాలన్నిటికీ
ఎల్లప్పుడు గుర్తుంచుకోండి
డి. ఆర్. దేశాయ్ అండ్ కో
కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్
సాగర్ టాకీస్ బిల్డింగ్, ఫోన్: 4508
హైదరాబాద్

ప్రభుత్వపు వేలం అమ్మకం
హైదరాబాద్ జిలా కలెక్టరువారి ఆదేశానుసారం, సికిందరాబాద్‌లో పొగాకుబజారులో మజ్జా వీరేశంగారికి చెందిన 1-6-276 నెంబరు ఇల్లు, ఆదాయపన్ను బాకీని వసూలుచేసే నిమిత్తం గురువారం ఏప్రిల్ 2 వ తేదిన ఉదయం 11 గంటలకు వేలంలో అక్కడికక్కడే అమ్మబడును.
వివరాలకు:
కైలాస్ సర్వీసెస్
గవర్నమెంట్ ఆక్షనర్స్, 4-3-336 మహబూబ్‌రామ్ రోడ్.
ట్రూప్ బజార్, హైదరాబాద్

దిగ్విజయమైన 10 వ సంయుక్త వారం!
న్యూ ఓరియంటల్ పిక్చర్స్ వారి
ఢిల్లీ కా ఠగ్
అశోక్ హైదరాబాద్ మనోహర్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30
(Trupix) —విజయ రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!
ప్రభాత్ చిత్రవారి
గజగౌరి
సలోచన, రత్నమాల, సాహుమోడక్, నానాపాల్సికర్
దర్శకత్వం: రాజాఠాకూర్ సంగీతం: సుధీర్ ఫడ్‌కే
ప్రభాత్ హైదరాబాద్ చిత్ర సికిందరాబాద్
ఆటల సమయాలు: 3-30, 6-30 9-30
మరాట్వాడాలో బుకింగ్స్‌కై:
పూర్ణా పిక్చర్స్ (ప్ర) లి., సికిందరాబాదు

ప్యారడైజ్ నేడే చూడండి!
సికిందరాబాద్
ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30
— చమ్రియా రిలీజ్ —

పక్షిరాజావారి
అగ్గిరాముడు
దర్శకుడు: యస్.యం.శ్రీరాములు నాయుడు
BHARAT STUDIO
11 వ దిగ్విజయ సంయుక్త వారం!



జమరుద్ హైదరాబాద్ అజంతా సికిందరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30 ఆటలు: 3-30, 6-30, 9-30
(Trupix) — జగత్ పిక్చర్స్ రిలీజ్ —

నిర్దాక్షిణ్యంగా విధికి బలి అయిన ఒక స్త్రీ గాథ...
క్వాత్రా ఫిల్మ్స్ వారి
అదాలత్
నర్గిస్, సునీల్ దత్, ప్రాణ్, అచలా సచ్‌దేవ్, జగదీప్, జగన్ కపూర్, రూపమాల, కుమకుమ్, ప్రమోదినీ, లేటెస్ట్ యూసుఫ్
దర్శకత్వం: కాళిదాస్ సంగీతం: మదన్ మోహన్ పాటలు, మాటలు: రాజేంద్రకృష్ణ
—:తర్వాత చిత్రం:—
పాలెస్ & కమల్—హైదరాబాద్ అజంతా-సికిందరాబాద్
(Trupix) —మ్యూజిక్ ఫిల్మ్స్ రిలీజ్—

మలయా ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కుట్ర

చైనీస్ కమ్యూనిస్టు పార్టీ పై ఆరోపణ

కౌలాలంపూర్, మార్చి 28

మలయా ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి పన్నిన కుట్రలో స్థానిక కమ్యూనిస్టులకు చైనా కమ్యూనిస్టు పార్టీ సహాయం చేస్తున్నదని మలయా నేడు ఆరోపించినది.

మలయా ఫెడరేషన్‌కు కమ్యూనిజం వల్ల ప్రమాదం సంభవించనున్నదని, తత్కారణంగా మలయా రహస్య పోలీసు దళం వారు 240 మందిని అరెస్టు చేయడం జరిగిందని మలయా ప్రభుత్వం నేడొక శ్వేతపత్రంలో వెల్లడించినది.

సుమారు 10 వేల పదాలు కల ఆ శ్వేతపత్రంలో మలయా ప్రభుత్వం వచ్చే జనరల్ ఎన్నికలలో ప్రభుత్వాన్ని తలక్రిందులు చేయటానికి కమ్యూనిస్టులు ఒక పథకం వేసుకొని సిద్ధంగా ఉన్నారని వెల్లడించినది.

స్కూలు విద్యార్థులను, కార్మికులను కూడా రహస్య కార్యకర్తలు పెడమార్గాన పెడుతున్నారని, విధ్వంసక చర్యలు సాగించటమే వారి ముఖ్య కార్యక్రమంగా ఉన్నదని దానిలో తెల్పబడింది. "కమ్యూనిస్టులు అట వస్తువులుగాను, వారి చేతుల్లో కీలుబొమ్మలుగాను మారటానికి బద్ధకాన్న వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుంది" ప్రభుత్వం హెచ్చరిక చేసినది.

800మంది కమ్యూనిస్టు విధ్వంసకులు ఇంకా అడవులలోని రహస్య స్థలాలలో దాగుకొని ఉన్నారని ప్రభుత్వం తెల్పినది. అయితే విధ్వంసకుల సంఖ్య బలం చాలా తగ్గిపోయిందిగనక ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోటానికి వారు చేస్తున్న ప్రయత్నాలు విఫలమైనట్లేనని ప్రకటించినది.

జపాన్‌లో బుద్ధ మహాపరినిర్వాణ ఉత్సవాలు

టోక్యో, మార్చి 27

2500 బుద్ధమహాపరినిర్వాణ వార్షికోత్సవాలు జపాన్‌లో నేడు ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయి. 18 ఆసియా దేశాలనుంచి (ఇండియాతోసహా) 59 మంది ప్రముఖ బౌద్ధ మతాచార్యులు ఈ ఉత్సవాలలో పాల్గొనటానికిగాన వచ్చారు.

2500 బుద్ధమహాపరినిర్వాణ వార్షికోత్సవాలను భారతదేశం 1956-57లో జరిపినది. కాని జపాన్ పంచాంగం ప్రకారం ఈఉత్సవం ఈయేడు వచ్చింది.

జపాన్ మాజీ ప్రధాని ఇషిబాషి ఈ ఉత్సవాలకు నేడు ప్రారంభోత్సవం చేశారు. నేటి ఉత్సవానికి మికాషా రాజకుమారుడు, ఆసియాదేశాల రాయబారులు కూడా వచ్చారు.

ఈ ఉత్సవం సందర్భంగా "బుద్ధుడు-నేటి ప్రపంచము" అనే విషయంపై ఒక చర్చాగోష్ఠి కూడా ఏర్పాటు చేయబడినది. ఈ చర్చాగోష్ఠిని జపాన్ ప్రభుత్వ సహకారంతో జపాన్ మహాబోధి సంఘం ఏర్పాటు చేస్తున్నది. గోష్ఠి నాల్గు రోజులపాటు జరుగుతుంది.

ఆకాశవాణి

[3వ పేజీ తరువాయి]

8-45 ప్రసార సమాప్తి.

30.66 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 2-10 లలిత్ సంగీత్ (గ్రా.రి) 2-20 వేణువు: నిలయ విద్వాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

60.14 మీ (4989 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, అంతా ఒకటే; రూపకము 7-30 హైదరాబాదు ఎ వలె 9-15 లలిత్ సంగీత్ 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసారాలు విశేషాలు 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 సి. హెచ్. భీమశంకరరావు [హైద్రాబాద్ నుండి రిలే] 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం [గ్రా. రి.] 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి (గ్రా.రి.) 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము, అంతా ఒకటే: రూపకము 7-30 ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు: చర్చ (హైదరాబాద్ నుండి రిలే) 7-45 మంచాల జగన్నాథరావు: వీణ (హైదరాబాదునుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు, 10-30 ప్రసార సమాప్తి

తాలూకు ముసాయిదా నిబంధనల గురించి విమర్శలు పంపడానికి గడువు తేదీని 1959 ఏప్రిల్ 15 వరకు పొడిగించారు. విమర్శలు వాణిజ్యపరిశ్రమల మంత్రిత్వశాఖ, ఉద్యోగ్ భవన్ న్యూఢిల్లీకి పంపవచ్చు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో శిస్తు రెమిషన్

ఎగువసభలో ఆర్థిక మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 27

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో వరద దెబ్బతిన్న ప్రాంతాలకు శిస్తు రెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎగువ సభలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు.

రెవెన్యూమంత్రి తరపున ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి నాలుగు అణాలు, అంతకు తక్కువ పంట పండిన ప్రాంతాలలో పూర్తి రెమిషన్, నాలుగణాలకు మించి ఆ ప్రాంతాలకు లోపు పంట పండిన ప్రాంతాలలో సగం రెమిషన్ ఉంటుందని అన్నారు.

ఈ ఉభయ జిల్లాలలో వరదల వల్ల కలిగిన నష్టాన్ని, ప్రభుత్వం అందజేసిన సహాయాన్ని వివరిస్తున్న నివేదికను కూడా ఆయన సభకు సమర్పించారు.

సహాయ కార్యక్రమాలతో ముడిపడ్డ మొత్తాల వసూళ్ళను సంవత్సరం వాయిదా వేయాలని నిర్ణయించటం కూడా ప్రకటనని ఆయన చెప్పారు.

మున్నేరుపై ప్రాజెక్టు నిర్మాణం

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో భాగంగా ఖమ్మం జిల్లా గొల్లపాడు గ్రామం వద్ద మున్నేరుపై అనకట్ట నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని ఇరిగేషన్ మంత్రి శ్రీ కె.వి. నరసింగరావు చెప్పారు.

దీనికి సంబంధించి కాలువల ఫీజిబిలిటీ 250 లక్షల ఖర్చయ్యే పథకం ఒకటి తయారు చేశారని, అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నప్పుడు పథకాన్ని అమలు పరచటం జరుగుతుందని ఆయన అన్నారు.

వర్తక వాణిజ్య గుర్తుల చట్టం—ముసాయిదా నిబంధనలు

న్యూఢిల్లీ, మార్చి 28

వర్తక వాణిజ్య గుర్తుల చట్టం

శ్రీ వెంకట్రావుగారి జీవిత సంగ్రహం

(1వ పేజీ తరువాయి)

గారన్ వారిస్ జమీందారీలను ప్రవేశపెడితే కళావారు వాటిని పూడ్చిపెట్టారని, కారన్‌వాలీస్ నుంచి కళావారి వరకు అదొక ప్రత్యేక యుగమని ఆనాడు చెప్పుకునేవారు. 1947 మార్చి నుంచి 1949 జనవరి వరకు రెవెన్యూ మంత్రిగాను, ఆ తరువాత 1952 ఫిబ్రవరి వరకు ఆరోగ్య శాఖా మంత్రిగాను వారు వ్యవహరించారు

విశాలాంధ్ర అనంతరం ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రంలో శ్రీ కళా 1955లో ప్లానింగ్ మంత్రిగా చేరారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అనంతరం, విశాలాంధ్ర ఏర్పడిన తరువాత వారు తిరిగి రెవిన్యూ శాఖను తీసుకున్నారు

రెవిన్యూ, భూ కమతాల విషయంలో అధికారికంగా మాట్లాడగల వారు ఎవరైనా ఉన్నారు అంటే అందులో శ్రీ కళా ఒకరని చెప్పితీరాలి

1960 లో రాజకీయరంగం నుంచి విరమించదలచినట్టుగా శ్రీ కళా అనేకసార్లు అంటూ ఉండేవారు. అప్పటికి వారికి 60 ఏళ్ళు నిండేవి. తాము రాజకీయాల నుంచి తొలగిపోయేలోగా భూసంస్కరణలకు తుది రూపాన్ని కల్పించాలని ఆయన ఎంతగానో ఆశించారు.

లక్ష్య సిద్ధిని కళ్లారా చూసుకునే అదృష్టం, శ్రీ వెంకటరావుగారికి లేకుండా పోయింది. ప్రపంచంలోని వివిధ దేశాలలోను అమలు జరుపబడుతున్న భూపరిమితుల విధానాన్ని గురించి శ్రీ వెంకటరావుగారు ఇటీవల సమగ్ర పరిశీలన జరుపుతున్నట్టు నేడెందరో మిత్రులు తెలియ పరిచారు. వైవాలో అమలుజరుపబడుతున్న సహకార సేద్య విధానాన్ని గురించి ఆయన ఈమధ్య సమగ్రంగా పరిశీలించినట్టు కూడా పై మిత్రులు వెల్లడించారు. భూ సంస్కరణలకు దారిచూపటానికి, నాగపూర్ తీర్మానాలను అమలు జరుపటానికి ఆంధ్రప్రభుత్వం శ్రీ వెంకటరావుగారి పైన ఆధారపడి ఉన్నది.

శ్రీ వెంకటరావుగారి భౌతిక దేహాన్ని తీసుకువెళ్లిన మోటారు శకటం వెంట విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు అమలాపురం వెళ్ళారు. అక్కడ జరిగే అంత్య క్రియలలో వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తారు.

శ్రీ కళా వెంకటరావుగారి తండ్రిగారు గత సంవత్సరమే ఇక్కడ కాలధర్మం చెందారు వారి భౌతిక దేహాన్ని కూడా, అంత్య క్రియల కొరకు వారి కోరిక ప్రకారం, వారి స్వగ్రామానికి తీసుకుపోవటం జరిగింది

గవర్నర్ జోహార్లు

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ నేడొక సానుభూతి సందేశాన్ని ప్రకటిస్తూ, శ్రీ వెంకటరావుగారు సమర్థుడైన ఒక ప్రముఖ వ్యవహర్త అని, పరిపాలనా దక్షుడని, మంచి వక్త అని, ప్రజాసేవమూలంగానే ఆయన జీవితంలో ఉన్నత పదానికి వెళ్ళగలిగారని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"శ్రీ వెంకటరావు గారు 1921 నుంచి తమ జీవితాన్ని ప్రజాసేవకే ధారపోశారు. అఖిల భారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా ఆయనఉన్నప్పుడు 1949 వ సంవత్సరంలో, ఆయనతో నాకు తొలిసారిగా పరిచయం కలిగింది తరువాత, 8 ఏళ్లకు ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూమంత్రిగా ఉన్న ఆయనను నేను కలుసుకోవటం జరిగింది

గత ఏడాది ఆరు మాసాలుగా ఆయనను నేను అతి సన్నిహితంగా అర్థం చేసుకుంటూ వచ్చాను. ఆయన మేధాపటిమ జ్ఞాపక శక్తి, విషయ గ్రహణ శక్తత, అనితర లభ్యమైనవనే చెప్పాలి ఏ విషయంమీద, ఎప్పుడు ఏది అడిగినా వెంటనే, తడుముకోకుండా, అధికారిక పద్ధతిలో సమాధానం చెప్పగల ఉద్దండుడు ఆయనలోని విశిష్టత అని ఎవరైనా అంగీకరించి తీరుతారు. ఆయన సహవాసం లభించటం ఎవరికైనా అదృష్టమే.

శ్రీ వెంకటరావుగారు ఆరోగ్యం కాగుండక పోయినా విధినిర్వహణ విషయంలో ఏమాత్రపు ఏమరుపాటును సహించేవారుకాదు,

టిబెట్‌లో స్థానిక ప్రభుత్వం రద్దు

తిరుగుబాటు నాయకుల అరెస్టుకు పెకింగ్ ప్రభుత్వ ఉత్తర్వులు

హాంకాంగ్, మార్చి 28

లాసానగరంలోని చైనీస్ సైనిక దళాలపై టిబెటన్ సైన్యం, ఇతర విప్లవ శక్తులు తిరుగుబాటు జరిపిన ఫలితంగా టిబెట్ ప్రభుత్వాన్ని రద్దుచేస్తున్నట్టు చైనా స్టేట్ కౌన్సిల్ నేడు ప్రకటించినది.

టిబెట్ పరిస్థితిపై పెకింగ్ ప్రభుత్వం ప్రకటన చేయటం ఇదే మొదలు ఇంత వరకు మౌనంపూనిన పెకింగ్ ప్రభుత్వ ప్రకటనను నవచైనా వార్తా సంస్థ వెల్లడించినది.

తిరుగుబాటు దారులు దలైలామాను "నిర్బంధంలో" ఉంచినట్టు ప్రకటనలో వెల్లడించబడినది. అయితే "నిర్బంధం" ఎటువంటిదో ప్రభుత్వం స్పష్టంగా వివరించలేదు. శాసనం ప్రకారం 18 మంది టిబెటన్ నాయకులు శిక్షించబడగలరని ప్రకటించబడినది. వీరి పేర్లనుకూడా ప్రభుత్వం వెల్లడించినది

ఉభయ శాసన సభల వాయిదా

(1వ పేజీ తరువాయి)

నిజాయితీని, నిష్పాక్షిక బుద్ధిని కొనియాడారు.

కాంగ్రెస్ సభ్యుడుకాని, కమ్యూనిస్టు సభ్యుడుగాని, ఎప్పుడు ఏసమస్యను ఆయనముందు ఉంచినా ఆయన, నిష్పక్షపాత బుద్ధితో ఆ సమస్యను సత్వరంగా పరిష్కరించేవారని, ఆయన మేధాశక్తి అమోఘమైనదని శ్రీ నారాయణరెడ్డి అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి సంతాపం

డెమొక్రాటిక్ గ్రూప్ సభ్యుడు డాక్టర్ చెన్నారెడ్డిగారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించిన వృద్ధవీరులందరు ఒకరొకరుగా అస్తమిస్తున్నారని, వారు లేని లోటు తీరటం దుర్ఘటమని అన్నారు.

శ్రీ కళా వెంకటరావుగారు విశ్రాంతి అనేది లేకుండా దేశసేవ చేశారని, రఫీ అహమ్మద్ కిద్వాయ్ మాదిరిగా, తుది ఘడియవరకు కృషి చేస్తూనే ప్రాణం వదిలారని కూడా అన్నారు.

శ్రీ వెంకటరావు గారి సముజ్జ్వల ఉన్నత సేవు తాము ప్రతిపక్షానికి చెందిన వారమనేమాట తమ స్మృతిలోనే ఉండేదికాదని సోషలిస్టు సభ్యుడు శ్రీ సత్యనారాయణ రాజుగారు శ్రీ వెంకటరావుగారిని గురించి అన్నారు

ప్రజాపార్టీ సభ్యుని ప్రశంస

ప్రజా పార్టీ సభ్యులు శ్రీ కృష్ణపతారంగారుమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు ప్రత్యేకంగా శ్రీ వెంకటరావుగారికి అమితంగా రుణపడి ఉన్నారన్నారు.

స్పీకర్ సంతాపం

పై సభ్యుల అభిప్రాయాలతో స్పీకర్ శ్రీ కాళేశ్వరరావుగారు ఏకీభవిస్తూ, శ్రీ వెంకటరావుగారు ఒక మహాపురుషుడని, ఆయనలో సేవానిరతి, త్యాగదీక్ష మూర్తీభవించినాయని, ప్రజాసేవలోనే ప్రాణంవదలటం, అదీ ప్రశాంతంగా జరగటం ఆయన అదృష్టమని అన్నారు.

శ్రీ వెంకటరావుగారితో తమకుగల చిరకాల సాహచర్యాన్ని గురించిప్రస్తావిస్తూ, ఆయన ఏ పనిచేసినా సమర్థతతో చేసేవారని, ఆయన ఎప్పుడూ కూడా విజ్ఞాన సముపార్జనకే ప్రయత్నిస్తూ ఉండేవారని, ఆయన తమ జీవితాన్ని సంపూర్ణంగా "విద్యార్థి" గానే గడిపారని శ్రీ కాళేశ్వరరావుగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"శ్రీ వెంకటరావుగారు వీర మరణాన్ని సాధించుకున్నారు. భూ సంస్కరణల విషయంలో ఆయన రథసారథి వలె వ్యవహరించారు. సారథికి ఉచితమయిన మరణాన్నే పొందారు.

ఎగువసభ సభ్యుల విచారం

(1వ పేజీ తరువాయి)

స్థైర్యాలను బహువిధాల ప్రశంసించారు.

శ్రీ కళా వెంకట్రావుగారితో తన సాన్నిహిత్యాన్ని వివరిస్తున్నపుడు శ్రీ జి. బ్రహ్మయ్యగారి గొంతు గద్గదికమైనది.

శ్రీమతి రామసుబ్బమ్మ కోటిరెడ్డి గారు శ్రీ వెంకట్రావుగారి గుణగణాలను వర్ణిస్తూ కన్నీటిని ఆపుకోలేకపోయారు.

ప్రకాశం పంతులుగారి ధైర్యం, డాక్టర్ పట్టాభి సీతారామయ్య గారి ప్రతిభ శ్రీ కళా వెంకట్రావు గారిలో మూర్తీభవించాయని శ్రీమతి డి. లక్ష్మీబాయమ్మగారు అన్నారు.

శ్రీ వెంకట్రావు గారి జీవితంనుంచి యువకులు నేర్చుకోవలసిన విశేషాలు చాలా ఉన్నాయని శ్రీ కళా ఇటీవల ఖమ్మంలో రెండురోజులుండి, విరామ సమయంలో నోట్సుతీసుకొంటూ రెండు పుస్తకాలు చదివారని శ్రీ ఎస్. సిద్ధారెడ్డి అన్నారు.

ధర్మనిర్వహణ వల్ల ఏదిసాధించగలరో శ్రీ కళావెంకట్రావుగారు నిరూపించారని శ్రీ వెంకట సుబ్బయ్య అన్నారు.

శ్రీయుతులు అబుయూసఫ్, కాళోజీ నారాయణరావు, పాలగుమ్మి పద్మరాజు, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, వైస్ రావు, ప్రొఫెసర్ గిడియాన్, మనోహర రావు, రమాకాంత రావు వి. పురుషోత్తం గార్లు కూడా శ్రీ వెంకట్రావుగారి ప్రతిభను ప్రశంసిస్తూ మాట్లాడారు

సభకు వస్తానని మాటఇచ్చి, సభకు రాని నిరాశ పరచటం ఇష్టంలేక, శ్రీ వెంకట్రావుగారు ఆటవల .03 కి గీ జ్వరంతో సభకు హాజరైన ఒక సంఘటనను శ్రీ కాళోజీ వివరించారు

సభాధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావుగారు శ్రీ కళా వెంకటరావుగారికి జోహార్లర్పించారు.

సభ సోమవారం సాయంత్రం నాలుగు అంటలకు వాయిదా వేయబడినది.

అమాంతంగామాయమైపోయిందనిభావిస్తున్నాను. ఆయన నిర్యాణం వ్యక్తిగతంగా నాకు భరింప రానిదిగా ఉన్నది."

ముఖ్య మంత్రి సంతాపం

(1వ పేజీ తరువాయి)

నుంచి, కళావారి వరకు అదొక ప్రత్యేక శకమని ఆనాడు అనుకునే వారు. అతి విప్లవాత్మకమైన భూ సంస్కరణలకు అంతిమ స్వరూపం ఇవ్వబడే సమయంలో ఆయన పరమపదించటం జరిగినది. సంస్కరణల విషయంలో ఇది చాలా విషమఘట్టం ఇప్పుడే ఆయన మన మధ్య లేక పోవటం మన దురదృష్టం"

శ్రీ వెంకటరావుగారు నైతికశక్తి నిస్వార్థతను, దూర దృష్టిని, ఆత్మార్పణ బుద్ధిని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఎంతగానో ప్రస్తుతించారు పరిస్థితులు ప్రభావం ఆయనను ఏ విధంగాను కూడా లొంగించుకొన లేకపోయేదని వారు వెల్లడిచేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"శ్రీ వెంకటరావుగారితో నాకు పాతికేళ్ళ నుంచి పరిచయం ఉన్నది అది నా అదృష్టమనే నేను భావిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘంలో నేను ఆయనతోపాటు సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించాను.

శ్రీ వెంకటరావుగారు నాకు ఆప్త మిత్రుడు మాత్రమే కాదు; మార్గదర్శి కూడాను. నా వ్యక్తిగత వ్యవహారాలలో కూడా ఆయన నాకు సలహాలిస్తూ ఉండేవారు. ఆయన ఆకస్మిక మరణం ఆంధ్రప్రదేశ్‌కు తీరని లోటు అయింది. నామటుకు నేను ఒక మహా జ్యోతి

గురువారం, 2-4-59న 3-30 గంటలకు విడుదల!

ఒక నటి, ఆదర్శ పత్ని కాగలదా? సమాధానంకోసర ఈ చిత్రాన్ని చూడండి!

దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్‌వారి

ఏక్ షోలా

DEEP & PRADEEP PRODUCTIONS

నటీనటులు: మాలాసిన్హా, ప్రదీప్, నజీర్ హుసేన్, ధూమల్, శుభాఖోటే

దర్శకుడు: చంద్రసైగల్ సంగీతం: మదన్‌మోహన్ పాటలు: సజ్జనుడు

రాయల్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్

(TRUPIX) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!

ఈ సంవత్సరపు ఉత్తమ చిత్రమని చెప్పి అందరూ ఏకగ్రీవంగా నిర్ణయిస్తున్నారు...

రామకృష్ణ ప్రొడక్షన్స్ వారి

ఇల్లాలి అదృష్టం ఇంటికి భాగ్యము

నటీనటులు: సావిత్రి, నాగేశ్వరరావు, సీత, దొరైరాజ్, బాలాజీ, పిరప్పు

సంగీతం: రాజేశ్వరరావు, ఎస్.వి. వెంకట్రామన్ దర్శకత్వం: టి. ఎస్. దొరైరాజ్

దీపక్ మహల్ హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్

ఆటల సమయాలు: 2-45, 6-00, 9-15

(Trupix) — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

గురువారం, 2-4-59 న 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

ప్రతి కుటుంబానికి వినోదాన్నిచ్చే సాంఘిక చిత్రం...

రిపబ్లిక్ వారి

పెళ్లి సందడి

ఎ. నాగేశ్వరరావు, అంజలి, సరోజ, చలం, గుమ్మడి, రమణారెడ్డి, ఎస్. బాలసరస్వతి

సాగర్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్ మార్కండేయ వరంగల్ అశోక్ నిజామాబాద్

(Trupix) — చక్రియా రిలీజ్ —

— శారదా ఫిలిమ్స్ వారి ఉగాది కానుక! —

శాస్త్రోక్తమైన సంగీత విద్యనభ్యసించి పండిత పామర జనులలో ఒక నూతన చైతన్యాన్ని కలిగించిన ఒక మహాగాయకుని కథ....

జయభేరి

నటీనటులు: నాగేశ్వరరావు, అంజలి, రాజసులోచన, శాంతకుమారి, రంగారావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, ముక్కామల

దర్శకత్వం: పి. పుల్లయ్య సంగీతం: పెండ్యాల

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్ రామా వరంగల్

(Trupix) — నవయుగ రిలీజ్ —

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road Hyderabad, Editor: M. S. Subrahmanyam,